

జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త
తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 05 సంచిక : 359 పేజిలు : 08, వెల రూ. 5రూ/ బుధవారం - 04 - జున్- 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar. Warangal. Khammam. Nalgonda. Nizamaba


## జగన్ ఖబడ్దార్..
# మంత్రుల హెచ్చరిక


2లో

మాజీ సీఎం జగన్‌పై మంత్రులు ఫైర్ అయ్యారు.
తల్లికి, చెల్లికి వెన్ను పోటు పొడిచింది జగన్ కాదా అని మంత్రి సవిత ప్రశ్నించారు
ప్రజలు ఎందుకు బుద్ధి చెప్పారో ఇప్పటికైనా తెలుసుకోవాలని హితవుపలికారు.
జగన్ రౌడీ షీటర్‌లను పరామర్శించడం అంటే అరాచకాలను ప్రోత్సహించడమే అని
ఎన్నికల హామీలు ఎన్ని అమలు చేశారో చర్చకు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు.

అమరావతి, జూన్ 3: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని ఉద్దేశించి మాజీ సీఎం వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రులు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సీఎం చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదంటూ ఫైర్ అయ్యారు. మంత్రి సవిత మాట్లాడుతూ.. జగన్ ఒక రంగుల రెడ్డి అని.. ఆయనవి చీప్ పాలిటిక్స్ అంటూ విరుచుకుపడ్డారు. తల్లిని, చెల్లిని మోసం చేసింది జగన్ అని వ్యాఖ్యలు చేశారు. గతంలో ఏపీని గంజాయి రాష్ట్రంగా మార్చారని.. గత 5 ఏళ్లలో దళితులపై దాడులు ఎలా చేశారో చూశామన్నారు. జగన్ రౌడీ షీటర్‌లను పరామర్శించడం అంటే అరాచకాలను ప్రోత్సహించడమే అని అన్నారు. 'జగన్ ఖబడ్దార్.. మీకు చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత లేదు' అని హెచ్చరించారు. అన్నమయ్య జిల్లాలో డ్యాం కొట్టుకుపోయి 42 మంది చనిపోతే ఎందుకు పరామర్శించ లేదని ప్రశ్నించారు. తల్లికి, చెల్లికి వెన్నుపోటు పొడిచింది జగన్ కాదా అని ప్రశ్నించారు. ప్రజలు ఎందుకు బుద్ధి చెప్పారో ఇప్పటికైనా తెలుసుకోవాలని హితవుపలికారు. వైఎస్ వివేకాను చంపితే వాళ్ళకు ఎందుకు న్యాయం చేయలేదని నిలదీశారు.

## 85 శాతం ఉద్యోగాలు వారికే..! సరికొత్త విధానం
## ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం


2

- స్థానికులకు 85 శాతం ఉద్యోగాలు, లడఖ్ అటానమస్ హిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్‌లలో మొత్తం
- మొత్తం 10 సంవత్సరాల పాటు యుటిలో పనిచేసిన పిల్లలు కూడా నివాసానికి అర్హులు.

కేంద్ర ప్రభుత్వం మంగళవారం లడఖ్ కేంద్రపాలిత ప్రాంతానికి కొత్త రిజర్వేషన్లు, నివాస విధానాలను ప్రకటించింది. స్థానికులకు 85 శాతం ఉద్యోగాలు, లడఖ్ అటానమస్ హిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్‌లలో మొత్తం సీట్లలో మూడింట ఒక వంతు మహిళలకు రిజర్వ్ చేయబడింది. లడఖ్‌లో ఇంగ్లీష్, హిందీ, ఉర్దూ, భోటి, పుర్గి భాషలను అధికారిక భాషలుగా చేశారు.

## తెనాలి ఘటన: పోలీసుల తీరుపై
# జగన్ సంచలన ఆరోపణలు


2లో

- తెనాలిలో యువకులపై పోలీసుల అమానుషంగా దాడి చేశారన్న జగన్
- ఏప్రిల్ 24న వివాదం, తర్వాత రోజుల తరబడి చిత్రహింసలు పెట్టారని ఆరోపణ
- గాయాలున్నా... లేవని డాక్టర్లతో సర్టిఫికెట్ ఇప్పించారని ఆగ్రహం
- ఘటన తర్వాత రౌడీషీట్లు తెరిచి, తప్పుడు ప్రచారం చేస్తున్నారని జగన్ ఫైర్
- పోలీసులే చిత్రీకరించిన వీడియో నెల తర్వాత బయటకు వచ్చిందని వెల్లడి

తెనాలిలో ఇటీవల జరిగిన ఓ ఘటనపై వైసీపీ అధినేత జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. ముగ్గురు యువకులపై పోలీసులు అమానుషంగా ప్రవర్తించారని, వారిపై అక్రమ కేసులు బనాయించి, చిత్రహింసలకు గురిచేశారని ఆయన మండిపడ్డారు. ఇవాళ తెనాలిలో యువకుల కుటుంబాలను పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ ఘటనకు సంబంధించి పలు సంచలన ఆరోపణలను మీడియా ముందుంచారు. పోలీసులు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని వ్యవహరించారంటూ ధ్వజమెత్తారు.

### జగన్ ఏం చెప్పారంటే...!

వైఎస్ జగన్ వెల్లడించిన వివరాల ప్రకారం, తెనాలికి చెందిన రాకేష్ (జొమాటో ఉద్యోగి, హైదరాబాద్‌లో పనిచేస్తాడు), మంగళగిరికి చెందిన షెట్రోల్ జాన్ విక్టర్ (జూనియర్ అడ్వకేట్), కరీముల్లా

## కెనడా జీ7 సదస్సుకు భారత్‌కు
# అందని ఆహ్వానం..


2

- కెనడా జీ7 సదస్సుకు భారత్‌కు ఇంకా అందని ఆహ్వానం
- ఆరేళ్లలో తొలిసారి మోదీ గైర్హాజరయ్యే సూచనలు
- ఇది దౌత్యపరమైన భంగపాటంటూ కాంగ్రెస్ పార్టీ విమర్శ
- భారత్-కెనడా మధ్య ఉద్రిక్తతలే కారణమనే ఊహాగానాలు

ఢిల్లీ : కెనడా ఆతిథ్యమిస్తున్న ప్రతిష్ఠాత్మక జీ7 కూటమి శిఖరాగ్ర సమావేశానికి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈసారి దూరంగా ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ పరిణామంపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర విమర్శలు గుప్పించింది. ఇది

## ఎయిర్‌పోర్టుల పై సీఎం చంద్రబాబు సమీక్ష..
# అధికారులకు కీలక ఆదేశాలు


మిగతాది 2లో

- ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారు.
- హైవేలతో అన్ని రాష్ట్ర రహదారులను అనుసంధానం చేయాలని
- ఫిషింగ్ హార్బర్లను రాష్ట్ర సంపదగా తీర్చిదిద్దాలని సీఎం అధికారులకు తెలిపారు.
- సీఎం చంద్రబాబు ఇవాళ యోగా దినోత్సవం పై సమీక్ష

అమరావతి: ఏపీ సీఎం చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఈ క్రమంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా సీఎం చంద్రబాబు ఇవాళ(మంగళవారం) పోర్టులు, ఎయిర్‌పోర్టులు, ఫిషింగ్ హార్బర్లపై సమీక్ష నిర్వహించారు. ఈ క్రమంలో పోర్టులు, ఫిషింగ్ హార్బర్లను రాష్ట్ర సంపదగా తీర్చిదిద్దాలని సీఎం అధికారులకు తెలిపారు. వచ్చే ఏడాదికి 4 పోర్టులు, 4 హార్బర్లు సిద్ధం చేయాలని సూచించారు. ఈ నేపథ్యంలో త్వరలో ఏపీ లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం చంద్రబాబు వివరించారు. ఆ అమ్మాయిలకు 30 తులాలు

## వర్షాలే వర్షాలు..
## వచ్చే 3 రోజులు ఏపీలో వాతావరణం


2

- ఆంధ్రప్రదేశ్‌లో వచ్చే మూడు రోజులు వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం
- గురువారం తెలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా జల్లులు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశముంది.
- ఉరుములతో కూడిన మెరుపులు బలమైన ఈదురు గాలులు
- మంగళవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు

## బనకచర్ల ప్రాజెక్ట్‌ను
# వ్యతిరేకిస్తున్నాం


- ఏపీ ప్రభుత్వం గోదావరి నదిపై నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్ట్‌పై తెలంగాణ ప్రభుత్వం స్పందించింది.
- ఈ అంశాన్ని ఇప్పటికే కేంద్రం దృష్టికి తీసుకు వెళ్లినట్లు చెప్పింది.
- ఈ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకోవడానికి ఇంకా ఏలాంటి ప్రయత్నాలు చేయాలో అవన్నీ చేస్తామని మంత్రి ఉత్తమ్
- ఆ నీటిని ప్రజా ప్రయోజనాల కోసం మళ్లించాలని ఏపీలోని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది.


2

హైదరాబాద్, జూన్ 03: గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్ట్‌ను వ్యతిరేకిస్తున్నామని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అందులోభాగంగా ఈ ప్రాజెక్ట్‌ను అడ్డుకునేందుకు తాము ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ అంశాన్ని ఇప్పటికే కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ దృష్టికి తీసుకు వెళ్లి.. మాట్లాడామన్నారు. ఈ ప్రాజెక్ట్ నిర్మించకుండా అడ్డుకోవాలని ఆయన్ని కోరామని చెప్పారు. అలాగే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అభ్యంతరాలపై ఇప్పటికే కేంద్రానికి తెలియజేశామన్నారు. ఆ క్రమంలో గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు, కేంద్ర జల్‌శక్తి మంత్రికి లేఖలు రాసినట్లు

## ఫించన్ దారులకు
# తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్..

- ఎన్నికల హామీల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తూ దూసుకెళ్తోంది.
- ప్రభుత్వంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,
- వృద్ధులతో పాటు ఇతరులకు రూ. 2,016 ఇస్తుండగా.. దివ్యాంగులకు రూ. 4,016 అందిస్తోంది.
- ఆసరా పెన్షన్‌లను రూ. 4వేలకు, దివ్యాంగుల పెన్షన్లను రూ. 4 వేల నుంచి రూ. 6వేలకు పెంచుతున్నట్లు


2లో..

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఎన్నికల హామీల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తూ దూసుకెళ్తోంది. ప్రభుత్వంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ పథకంతో పాటు తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి సన్న బియ్యం పంపిణీ..

తదితర అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది రేవంత్ సర్కార్.

తెలంగాణలోని సంక్షేమ పథకాల్లో అతి ముఖ్యమైనది పింఛన్లు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఆసరా పేరుతో ఫించన్ల పంపిణీ చేపట్టింది. అయితే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పథకం చేయూత గా మారింది. ఈ పథకం కింద రాష్ట్రంలోని వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, బీడీ కార్మికులు, డయాలసిస్ రోగులు, ఎయిడ్స్, బోదకాలు వ్యాధిగ్రస్తులు.. తదితరులకు ఆర్థిక సాయం అందిస్తారు. చేయూత పథకం కింద

## ఇందిరాగాంధీ ఎవరికీ
# భయపడలేదు..


2లో

## మహోన్నత ఆశయంతో
# ఇందిరా డెయిరీ ఏర్పాటు


2లో

# ఇందిరాగాంధీ ఎవరికీ భయపడలేదు..

హైదరాబాద్ : ఆపరేషన్ సిందూర్ పై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఆయన మధ్యప్రదేశ్ లోని భోపాల్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు ప్రధాని మోడీ భయపడ్డారని విమర్శించారు. నరేందర్.. సరెండర్ అనగానే బెదిరిపోయాడని అన్నారు. ట్రంప్ భయంతోనే పాకిస్తాన్‌తో కాల్పుల విరమణ ప్రకటించారని ఎద్దేవా చేశారు. గతంలో పాకిస్తాన్‌తో యుద్ధ సమయంలో ఇందిరా గాంధీ ఎవరికీ భయపడలేదని గుర్తుచేశారు. చైనా, పాకిస్తాన్‌కు భారత్ సత్తా ఏంటో ఆమె చూపించారని అన్నారు. సరెండర్ కావడం బీజేపీ, ఆర్ఎస్ఎస్ నేతలకు అలవాటే అని తెలిపారు.

నష్టాల ప్రభావం మిలిటరీపై ఉండదు.. పహెల్గాం ఉగ్రదాడి అత్యంత క్రూరమైన చర్య: సీడీఎస్

ఇదిలా ఉంటే.. ఇంతకుముందు కూడా ఆపరేషన్ సిందూర్‌పై రాహుల్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇటీవల పెహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్‌తోపాటు, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత సైన్యం దాడులు చేసి ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ ఘటనపై రాహుల్ గాంధీ చేసిన ట్వీట్ తీవ్ర దుమారం రేపింది. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా ఉగ్రవాద శిబిరాలపై దాడులు చేయడానికి ముందు.. కేంద్రం పాకిస్తాన్‌కు సమాచారం ఇచ్చినట్లు ఆరోపిస్తూ రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలకు తెరతీశారు. ఈ ట్వీట్ దేశ వ్యాప్తంగా తీవ్ర దుమారం రేపింది. ఇది మరువక ముందే రాహుల్ ఇవాళ మరోసారి ఆపరేషన్ సిందూర్‌పై హాట్ కామెంట్స్ చేశారు.

## 85 శాతం ఉద్యోగాలు వారికే..!
# సరికొత్త విధానం ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం

స్థానిక ప్రయోజనాలను కాపాడటమే ఈ చర్య లక్ష్యం అని కేంద్రం తెలిపింది. 2019లో జమ్మూ కశ్మీర్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పించిన ఆర్టికల్ 370 రద్దు చేసిన తర్వాత లడఖ్ ప్రజలు తమ భాష, సంస్కృతి, భూమిని కాపాడుకోవడానికి రాజ్యాంగ పరిరక్షణ కోసం నిరసన తెలుపుతున్నారు. ప్రభుత్వం జారీ చేసిన బహుళ నోటిఫికేషన్ల ప్రకారం, ఉద్యోగాలు, స్వయంప్రతిపత్తి మండలులు, నివాసం, భాషలలో రిజర్వేషన్లకు సంబంధించిన విధానాలలో మార్పులు మంగళవారం నుండి అమల్లోకి వస్తాయి. కొత్త నిబంధనలలో భాగంగా యుటిలో 15 సంవత్సరాల పాటు నివసించిన లేదా ఏడు సంవత్సరాల పాటు చదివిన, యుటిలో ఉన్న విద్యా సంస్థలో 10 లేదా 12 తరగతి పరీక్షలకు హాజరైన వారు యుటి కింద లేదా కంటోన్మెంట్ బోర్డు కాకుండా స్థానిక లేదా ఇతర అధికారం కింద ఏదైనా పదవికి నియామకం కోసం లడఖ్ నివాసంగా ఉంటారు. అంతేకాకుండా, కేంద్ర ప్రభుత్వ అధికారులు, అఖిల భారత సేవల అధికారులు, ప్రభుత్వ రంగ సంస్థలు, కేంద్ర ప్రభుత్వ స్వయంప్రతిపత్తి సంస్థ అధికారులు, ప్రభుత్వ రంగ బ్యాంకులు, చట్టబద్ధమైన సంస్థల అధికారులు, కేంద్ర విశ్వవిద్యాలయాలు, కేంద్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన పరిశోధనా సంస్థల అధికారులు, మొత్తం 10 సంవత్సరాల పాటు యుటిలో పనిచేసిన పిల్లలు కూడా నివాసానికి అర్హులు.

# ఫించన్ దారులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్..

వివిధ వర్గాలకు చెందిన వారికి ప్రతి నెలా రూ. 4000 అందించనుంది రాష్ట్ర ప్రభుత్వం. ఎన్నికల్లో ప్రకటించిన విధంగా ఫించను పెంపునకు రేవంత్ సర్కార్ సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఆసరా పెన్షన్‌లను రూ. 4వేలకు, దివ్యాంగుల పెన్షన్లను రూ. 4 వేల నుంచి రూ. 6వేలకు పెంచనున్నట్లు తెలుస్తోంది. దీనిపై త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. తెలంగాణ రాష్ట్రంలో త్వరలోనే పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. దీంతో ఈ లోపే పెన్షన్ పెంచి ఆయా వర్గాల వారికి శుభవార్త అందించాలని రేవంత్ సర్కార్ భావిస్తోంది. పింఛను పెంపును అమలు చేసి ఎన్నికల్లోకి వెళ్లడమే శు భపరిణామంగా ప్రభుత్వం యోచిస్తోంది. దీంతో ఫించను పెంపుపై త్వరలోనే అధికారికంగా రేవంత్ సర్కార్ ఓ కీలక ప్రకటన చేయనున్నట్లు సమాచారం. ఇప్పటికే ఎన్నికల సమయంలో ఇచ్చిన పలు హామీలు నిలబెట్టుకుంది కాంగ్రెస్ ప్రభుత్వం. ఉచిత బస్సు దగ్గరి నుంచి ఇటీవల ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం వరకూ రేవంత్ సర్కార్ వేగవంతంగా నిర్ణయాలు తీసుకుంటోంది. దీంతో ఫించన్ల పంపిణీ కూడా వెంటనే చేపట్టాలని స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే పెన్షన్ల పెంపు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇక 2024 సామాజిక సర్వే లెక్కల ప్రకారం తెలంగాణలో మొత్తం 42. 7 లక్షల మంది ఫించను లబ్ధిదారులు ఉన్నట్లు తెలుస్తోంది. ఆసరా పథకం కింద ప్రస్తుతం రాష్ట్రంలోని వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, బీడీ కార్మికులు, డయాలసిస్ రోగులు, ఎయిడ్స్, బోదకాలు వ్యాధిగ్రస్తులు.. తదితరులకు ఆర్థిక సాయం అందిస్తున్నారు. వృద్ధులతో పాటు ఇతరులకు రూ. 2,016 ఇస్తుండగా.. దివ్యాంగులకు రూ. 4,016 అందిస్తోంది. వీటిని అతి త్వరలోనే పెంచేందుకు రేవంత్ సర్కార్ సిద్ధమవుతోంది.

## కెనడా జీ7 సదస్సుకు
# భారత్‌కు అందని ఆహ్వానం..

ఆరేళ్ల కాలంలో ప్రధాని మోదీ జీ7 సమావేశానికి హాజరుకాకపోవడం ఇదే తొలిసారి. కెనడాలోని అల్బెర్టా ప్రాంతంలో ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకు జీ7 దేశాల శిఖరాగ్ర సదస్సు జరగనుంది. ఈ సమావేశంలో పశ్చిమాసియాలోని ఉద్రిక్త పరిస్థితులు, రష్యా-ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న యుద్ధం, ప్రపంచ దేశాలు ఎదుర్కొంటున్న ఇతర కీలక సవాళ్లపై సభ్య దేశాల అధినేతలు చర్చించనున్నారు. అయితే, ఈ కీలక భేటీకి హాజరుకావాల్సిందిగా భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి ఆహ్వానం అందలేదు. ఒకవేళ చివరి నిమిషంలో ఆహ్వానం లభించినప్పటికీ, ప్రస్తుతం భారత్-కెనడా మధ్య నెలకొన్న ఉద్రిక్త సంబంధాల నేపథ్యంలో ప్రధాని మోదీ ఈ పర్యటనకు సుముఖత చూపకపోవచ్చనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి. ఇదే జరిగితే, గత ఆరేళ్లలో ప్రధాని మోదీ జీ7 సదస్సుకు హాజరుకాని తొలి సందర్భం ఇదే అవుతుంది. ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ తీవ్రస్థాయిలో స్పందించింది. కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జైరాం రమేశ్ మాట్లాడుతూ, జీ7 కూటమి సభ్య దేశాలైన అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్, జర్మనీ, జపాన్, ఇటలీ, కెనడా దేశాధినేతలతో పాటు బ్రెజిల్, మెక్సికో, దక్షిణాఫ్రికా, ఉక్రెయిన్, ఆస్ట్రేలియా వంటి దేశాలకు కూడా ఆహ్వానాలు అందాయని తెలిపారు. 2014కు ముందు జీ8గా ఉన్న సమయంలో నాటి ప్రధాని మన్మోహన్ సింగ్‌కు క్రమం తప్పకుండా ఆహ్వానాలు అందేవని, 2014 తర్వాత కూడా ఈ సంప్రదాయం కొనసాగిందని గుర్తుచేశారు. అయితే, ఆరేళ్లలో తొలిసారి భారత ప్రధానికి ఆహ్వానం అందకపోవడం దౌత్యపరంగా ఎదురైన భంగపాటేనని ఆయన విమర్శించారు. భారత్-పాకిస్థాన్ మధ్యవర్తిత్వానికి అమెరికాను అనుమతించడం వంటి పరిణామాల తర్వాత ఇది మరో దౌత్యపరమైన వైఫల్యంగా ఆయన అభివర్ణించారు. జీ7 కూటమిలో భారత్ సభ్యదేశం కానప్పటికీ, ఆతిథ్య దేశాల ప్రత్యేక ఆహ్వానం మేరకు భారత ప్రధానులు గతంలో పలుమార్లు ఈ శిఖరాగ్ర సమావేశాల్లో పాల్గొన్నారు. గత ఏడాది ఇటలీలో జరిగిన జీ7 సదస్సుకు భారత్‌తో పాటు ఆఫ్రికా, దక్షిణ అమెరికాకు చెందిన పలు అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రతినిధులు కూడా హాజరయ్యారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కూడా ఆ సమావేశంలో పాల్గొని తన వాణిని వినిపించారు.

## ఎయిర్‌పోర్టుల పై సీఎం చంద్రబాబు సమీక్ష..
# అధికారులకు కీలక ఆదేశాలు

అమరావతి, కుప్పం, దగదర్తి, శ్రీకాకుళం ఎయిర్‌పోర్టుల నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పీపీపీ విధానంలో రద్దీ మేరకు రాష్ట్ర రహదారుల విస్తరణ చేపట్టనున్నట్లు సీఎం చంద్రబాబు వివరించారు. హైవేలతో అన్ని రాష్ట్ర రహదారులను అనుసంధానం చేయాలని తెలిపారు. అలాగే. సీఎం చంద్రబాబు ఇవాళ యోగా దినోత్సవం పై సమీక్ష నిర్వహించారు. జూన్ 21 నిర్వహించబోయే యోగ కార్యక్రమం పై చర్చించినట్లు సమాచారం. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేష్ , కందుల దుర్గేష్, హోంమంత్రి అనిత , మంత్రి డోలా, మంత్రి సత్య కుమార్ యాదవ్ హాజరయ్యారు.

# కిడ్నీలో రాళ్ల గురించి కొన్ని నిజాలు



మన శరీరంలో కొన్ని రకాల వ్యర్థ పదార్థాలు పేరుకుపోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. అటువంటి వాటిలో యూరిక్ యాసిడ్ రాళ్లు కూడా ఒకటి. ఇవి మూత్రపిండాల్లో ఏర్పడే ఒక రకమైన కిడ్నీ స్టోన్స్. మూత్రంలో యూరిక్ యాసిడ్ పరిమాణం అధికమైనప్పుడు, అది స్ఫటికాలుగా మారి మూత్రపిండాల్లో పేరుకుపోతుంది. ఈ స్ఫటికాలు గట్టిపడి రాళ్లుగా రూపాంతరం చెందుతాయి. ఈ రాళ్లు మూత్రనాళం ద్వారా కిందకు ప్రయాణిస్తాయి. కొన్నిసార్లు ఇవి కదలకుండా ఉండిపోయి తీవ్రమైన నొప్పిని, మూత్రనాళంలో అడ్డంకులు, ఇన్ఫెక్షన్లు మరియు ఇతర ఆరోగ్య సమస్యలను కలిగిస్తాయి.

యూరిక్ యాసిడ్ అంటే ఏమిటి?

యూరిక్ యాసిడ్ అనేది ప్యూరిన్ల జీవక్రియలో భాగంగా ఏర్పడే ఒక వ్యర్థ పదార్థం. ప్యూరిన్లు అనేవి కొన్ని రకాల ఆహార పదార్థాలలో ఉంటాయి మరియు మన శరీరం కూడా సహజంగా వీటిని ఉత్పత్తి చేస్తుంది. సాధారణంగా, యూరిక్ యాసిడ్ మూత్రంలో కరిగిపోయి బయటకు విసర్జించబడుతుంది. అయితే, మూత్రం మరీ ఆమ్లయుతంగా మారినా లేదా చిక్కగా తయారైనా, యూరిక్ యాసిడ్ స్ఫటికాలుగా మారి రాళ్లు ఏర్పడటానికి దారితీస్తుంది. ఈ రాళ్లు చాలా చిన్న పరిమాణం నుండి పెద్దగా అడ్డంకులు కలిగించేంత పరిమాణం వరకు ఉండవచ్చు. కాల్షియం ఆధారిత రాళ్లతో పోలిస్తే, యూరిక్ యాసిడ్ రాళ్లను తరచుగా జీవనశైలి మార్పుల ద్వారా చికిత్స చేయవచ్చు. అందుకే వీటిని ముందుగానే గుర్తించడం చాలా ముఖ్యం.

యూరిక్ యాసిడ్ రాళ్ల లక్షణాలు

చిన్న రాళ్లు ఎటువంటి లక్షణాలు చూపించకుండానే మూత్రం ద్వారా బయటకు వెళ్లిపోవచ్చు. కానీ, పెద్ద రాళ్లు ఏర్పడినప్పుడు నొప్పి, మూత్రం సరిగా రాకపోవడం, ఇన్ఫెక్షన్ వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. సాధారణంగా కనిపించే కొన్ని లక్షణాలు కింద ఇవ్వబడ్డాయి: నడుముకు ఇరువైపులా లేదా కింది భాగంలో తీవ్రమైన నొప్పి. నడుము భాగంలో లేదా కడుపులో నొప్పి తగ్గకుండా ఉండటం. మూత్రంలో రక్తం కనిపించడం. వికారం లేదా వాంతులు. జ్వరం మరియు చలి. మూత్రం దుర్వాసన రావడం లేదా నురగతో కూడి ఉండటం. యూరిక్ యాసిడ్ రాళ్లు ఎలా ఏర్పడతాయి? యూరిక్ యాసిడ్ రాళ్లు ఏర్పడటానికి అనేక కారణాలు ఉన్నాయి. వాటిలో కొన్ని ముఖ్యమైనవి: ఆహారంలో యూరిక్ యాసిడ్ లేదా ప్రోటీన్‌ను ప్రాసెస్ చేయడంలో సమస్యలు శరీరం యూరిక్ యాసిడ్ లేదా ప్రోటీన్‌ను సరిగ్గా ప్రాసెస్ చేయలేనప్పుడు, మూత్రంలో యాసిడ్ పేరుకుపోతుంది. ఇది తరచుగా తల్లిదండ్రుల నుంచి జన్యుపరంగా సంక్రమిస్తుంది. గౌట్ వంటి పరిస్థితులలో ఇది కనిపిస్తుంది. గౌట్ ఉన్నవారిలో రక్తంలో యూరిక్ యాసిడ్ స్థాయిలు ఎక్కువగా ఉండి,

# బనకచర్ల ప్రాజెక్ట్‌ను వ్యతిరేకిస్తున్నాం

మొదటి పేజి తరువాయి

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకోవడానికి ఇంకా ఎలాంటి ప్రయత్నాలు చేయాలో అవన్నీ చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గోదావరి నదికి వరద పోటెత్తే క్రమంలో నీరు సముద్రం పాలవుతుంది. ఈ నేపథ్యంలో ఆ నీటిని ప్రజా ప్రయోజనాల కోసం మళ్లించాలని ఏపీలోని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. అందులోభాగంగా బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణం ద్వారా ఆ వరద నీటిని రాయలసీమతోపాటు ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు మళ్లించాలని భావించింది. తద్వారా తాగు, సాగు నీటి అవసరాలు తీర్చవచ్చని చెప్పింది. ఆ క్రమంలో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై కేంద్రంతో ఇప్పటికే సీఎం చంద్రబాబు నాయుడు చర్చించారు. అలాగే ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల కలిగే లాభాలను సైతం కేంద్రానికి లేఖ ద్వారా సీఎం చంద్రబాబు వివరించారు. ఈ నేపథ్యంలో జూన్ 2వ తేదీన న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శితోపాటు ఆ శాఖ ఉన్నతాధికారులతో ఏపీ జలవనరులు శాఖ ముఖ్య కార్యదర్శి



పీయూష్ కుమార్, ఏపీ ప్రభుత్వ నీటి సలహాదారు వెంకటేశ్వరరావు సమావేశమయ్యారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం గురించి కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శికి ఏపీ అధికారులు సోదాహరణగా వివరించారు. ఈ సందర్భంగా ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల తెలంగాణకు ఏమైనా నష్టం జరిగే అవకాశముందా అనే విషయాన్ని కేంద్ర ఆర్థిక శాఖ అధికారులు.. ఏపీ అధికారులను ప్రశ్నించగా.. వాటికి సైతం రాష్ట్ర అధికారులు స్పష్టమైన వివరణ ఇచ్చినట్లు తెలుస్తుంది. ఈ బనకచర్ల ప్రాజెక్ట్‌ను ఏపీ ప్రభుత్వం రూ. 81 వేల కోట్లతో నిర్మించ తలపెట్టిన సంగతి తెలిసిందే. మరోవైపు బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణంపై ఇప్పటికే బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కె. కవిత అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్ట్‌ను ఏపీ నిర్మిస్తుందని ఆమె ఇటీవల మీడియాలో మాట్లాడుతూ గుర్తు చేశారు. ఈ అంశంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించడం లేదన్నారు.

# జగన్ ఖబడ్దార్.. మంత్రుల హెచ్చరిక

మొదటి పేజి తరువాయి

జగన్ ఎలా మోసం చేశారో తెలుసన్నారు. పింఛన్‌ను రూ. 3 వేల నుంచి రూ. 4 వేలకు ఒకేసారి పెంచామని.. దేశంలో ఇంత పెద్ద ఎత్తున పింఛన్ ఇచ్చే ప్రభుత్వం ఎక్కడ ఉందో చూపించు అంటూ జగన్‌కు సవాల్ విసిరారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. 'జగన్ నీ భూ చట్టాలను రద్దు చేశాం. నీ హయంలో ఎన్ని లక్షల ఎకరాలు అక్రమాలు చేశారో.. ఇప్పుడు బయటికి వస్తున్నాయి' అని తెలిపారు. రాయలసీమను అభివృద్ధి చేసింది చంద్రబాబు నాయుడు అని చెప్పుకొచ్చారు. కడపలో స్టీల్ ప్లాంట్ నిర్మాణం ప్రారంభం కానుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్ల ధ్వంసం చేశారని మండిపడ్డారు. అమ్మ ఒడి పథకం ద్వారా ఎంత మందికి ఇచ్చావు జగన్ అంటూ ప్రశ్నించారు. తాము తల్లికి వందనం కింద ఎంత మంది పిల్లలు ఉన్నా రూ.15 వేలు ఇస్తున్నామని తెలిపారు. ల్యాండ్, వైన్, మైన్‌లో అక్రమాలు చేశారంటూ మంత్రి సవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.



### జగన్ సిగ్గుపడాలి: మంత్రి అనగాని

గంజాయి అమ్మే రౌడీ మూకలను పరామర్శించేందుకు తెనాలి వెళ్లిన జగన్ సిగ్గుపడాలి అని మంత్రి అనగాని సత్యప్రసాద్ వ్యాఖ్యలు చేశారు. తొమ్మిది కేసులు ఎదుర్కొంటున్న జాన్ విక్టర్ అమాయకుడైన అడ్వకేట్ అంటూ చెప్పడం జగన్‌కే చెల్లిందన్నారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ రౌడీ మూకలతో దాడులు చేయించడమే రాజకీయంగా నడిపిన వ్యక్తి జగన్ అంటూ విరుచుకుపడ్డారు. గత ఎన్నికల్లో జగన్ రౌడీ రాజకీయానికి చెంప చెళ్లుమనిపించినా.. క్రిమినల్ బుద్ధి అయితే ఇంకా మారలేదన్నారు. డ్రైవర్ సుబ్రమణ్యం కుటుంబాన్ని కనీసం పరామర్శించని జగన్.. గంజాయి ముఠా వద్దకు మాత్రం పరిగెత్తుకొని వెళ్లారంటూ ఫైర్ అయ్యారు. జగన్‌కు తెలిసిందల్లా అరాచకం, బెదిరింపులు, అవినీతి, విధ్వంసం మాత్రమే అంటూ మంత్రి అనగాని సత్యప్రసాద్ మండిపడ్డారు.

### జగన్ ఓ సైకో: ధూళిపాళ్ల

అమరావతి: జగన్ మరోసారి సైకోలను మానసికంగా సిద్ధం చేస్తున్నారని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పులివెందుల శాసనసభ్యుడు వైఎస్ జగన్ తెనాలి పర్యటనలో పోలీసు వాహనం మీద ఎక్కి వికృత చేష్టలకు పాల్పడిన సైకో అని వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి పైశాచిక సైకోలకు మద్దతు పలకడానికి వెళ్లేందుకు సిగ్గుండాలని ఫైర్ అయ్యారు. ప్రజలు దిక్కరించినా జగన్ వైఖరిలో మార్పు లేదన్నారు. జగన్ లాంటి వ్యక్తులు ప్రజల్లో తిరిగే నైతిక హక్కు, ప్రజాస్వామ్యంలో ఉండే హక్కు లేదన్నారు. జగన్ 2.0 చూపిస్తానంటూ సైకోలను ఉసిగొల్పి అరాచకాలను మళ్ళీ మొదలెట్టే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. పోలీసుల వాహనం మీద హల్‌చల్ చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ధూళిపాళ్ల నరేంద్ర డిమాండ్ చేశారు.

# తెనాలి ఘటన: పోలీసుల తీరుపై జగన్ సంచలన ఆరోపణలు

మొదటి పేజి తరువాయి

ఈ ఘటనలో బాధితులుగా ఉన్నారు. వీరు దళిత, మైనారిటీ వర్గాలకు చెందినవారని, అణగారిన వర్గాల యువకులని జగన్ పేర్కొన్నారు. ఏప్రిల్ 24న తెనాలిలోని ఐతానగర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద ఓ కానిస్టేబుల్ సివిల్ డ్రెస్సులో ఎవరితోనో గొడవపడుతుండగా, ఈ యువకులు జోక్యం చేసుకుని, "మా ఏరియాకు వచ్చి ఎందుకు గొడవ చేస్తున్నారు?" అని ప్రశ్నించారని జగన్ తెలిపారు. ఇదే వారు చేసిన తప్పయిందని ఆయన అన్నారు. ఆ కానిస్టేబుల్ జాన్ విక్టర్ బైక్ తాళాలు, ఫోన్ లాక్కున్నాడని, వారు వాటిని తిరిగి తీసుకున్న తర్వాత ఎవరి దారిన వారు వెళ్లిపోయారని వివరించారు. అయితే, మరుసటి రోజు ఏప్రిల్ 25న, సదరు కానిస్టేబుల్ మరికొందరు పోలీసులతో కలిసి మంగళగిరి వెళ్లి జాన్ విక్టర్, కరీముల్లాలను కొట్టుకుంటూ తెనాలి టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారని జగన్ ఆరోపించారు. ఆ రోజు రాత్రంతా వారిని తీవ్రంగా కొట్టారని తెలిపారు. ఏప్రిల్ 26న ఉదయం, స్టేషన్ సమీపంలోని ఐతానగర్ రోడ్డుపైకి తీసుకెళ్లి మళ్లీ విచక్షణారహితంగా కొట్టారని, వారి పరువు ప్రతిష్టలతో ఆడుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దాడిలో తెనాలి టూ టౌన్ సీఐతో పాటు పక్క పోలీస్ స్టేషన్ సీఐ కూడా పాల్గొన్నారని జగన్ ఆరోపించారు. కాళ్లపై లాఠీలతో కొట్టడం వల్ల తీవ్రమైన గాయాలయ్యాయని, బొబ్బలు కట్టిన దృశ్యాలను ఆయన ప్రస్తావించారు. ఏప్రిల్ 27న, అంటే మూడో రోజు, యువకులను మరో రోడ్డు సెంటర్ అయిన లింగారావు సెంటర్‌కు తీసుకెళ్లి పట్టపగలు మళ్లీ రెండోసారి దారుణంగా కొట్టారని జగన్ వివరించారు. మూడు రోజులుగా పోలీసుల అదుపులోనే ఉన్న విక్టర్ జేబులో పోలీసులే ఒక కత్తి పెట్టి, ఇద్దరు వీఆర్‌ఓలను పిలిపించి, అతని వద్ద మారణాయుధం దొరికినట్లు పంచనామా రాసుకున్నారని సంచలన ఆరోపణ చేశారు. "మూడు రోజులు మీ దగ్గరే ఉన్న వ్యక్తి జేబులోకి కత్తి ఎలా వచ్చింది?" అని జగన్ పోలీసులను సూటిగా ప్రశ్నించారు.

### వైద్య పరీక్షలు, కోర్టులో హాజరుపరిచిన తీరుపై ఆగ్రహం

ఇంత దారుణంగా కొట్టి, తీవ్ర గాయాలపాలైన యువకులను ఏప్రిల్ 28న కోర్టులో హాజరుపరిచే ముందు డాక్టర్ వద్దకు తీసుకెళ్లారని, అక్కడ ఎలాంటి గాయాలు లేవని డాక్టర్ చేత సర్టిఫికెట్ ఇప్పించుకున్నారని జగన్ ఆరోపించారు. "పోలీసులు కొట్టారని, గాయాలున్నాయని జడ్జిగారికి చెబితే మళ్లీ ఎస్పీ ఆఫీస్‌కు తీసుకెళ్లి



కరెంట్ షాక్ ఇస్తామని పోలీసులు బెదిరించారు" అని బాధితులు చెప్పినట్లు ఆయన తెలిపారు. "మనం ఏ సమాజంలో ఉన్నాం?" అని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు.

### జగన్ సంధించిన ప్రశ్నలు

ఈ సందర్భంగా జగన్ పోలీసుల తీరుపై పలు కీలక ప్రశ్నలు సంధించారు: ఏప్రిల్ 24న తమపై హత్యాప్రయత్నం జరిగిందని కానిస్టేబుల్ చెబుతుంటే, మరుసటి రోజు ఉదయం 10 గంటల వరకు ఎందుకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదు? పోలీస్ స్టేషన్ కిలోమీటర్ దూరంలోనే ఉంది కదా? సివిల్ డ్రెస్సులో ఉన్న కానిస్టేబుల్ అంబేద్కర్ విగ్రహం వద్దకు ఎందుకు వచ్చాడు? ఈ ముగ్గురు యువకులతో ఎందుకు గొడవపడ్డాడు? ఏప్రిల్ 25న ఉదయం అదుపులోకి తీసుకున్న యువకులను 24 గంటల్లో కోర్టులో ఎందుకు హాజరుపరచలేదు? ఇది చట్టాన్ని ఉల్లంఘించడం కాదా? ఈ కేసు టూ టౌన్ పోలీసులు చూస్తుంటే, మరో పోలీస్ స్టేషన్ సీఐకి ఈ కేసుతో ఏం సంబంధం? అతను కూడా ఎందుకు కొట్టాడు? కోర్టుకు తీసుకెళ్లే ముందు ప్రభుత్వ ఆసుపత్రిలో పోలీసులు కొట్టారని, గాయాలున్నాయని యువకులు చెప్పినా, డాక్టర్లు ఎందుకు నమోదు చేయలేదు? మెడికో లీగల్ కేసు అవుతుందని భయపడ్డారా లేక ప్రలోభాలకు లొంగిపోయారా?

వీడియో లీక్, రౌడీ షీట్ల వ్యవహారం

ఏప్రిల్ 26న నడిరోడ్డుపై యువకులను కొడుతున్న దృశ్యాలను పోలీసులే వీడియో తీశారని, నెల రోజుల తర్వాత ఆ వీడియో బయటకు వచ్చిందని జగన్ తెలిపారు. పోలీసుల్లోనే కొందరు మంచివారు ఈ అన్యాయాన్ని జీర్ణించుకోలేక వీడియోను విడుదల చేసి ఉండవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ఘటన జరిగిన తర్వాత, విషయం పెద్దది అవుతుందని తెలిసి, బాధితులైన రాకేష్, విక్టర్, కరీముల్లాలపై రౌడీ షీట్లు తెరిచారని జగన్ ఆరోపించారు. "ఒక జూనియర్ అడ్వకేట్, పాలిటెక్నిక్ చదివిన విద్యార్థి, మెకానిక్‌గా పనిచేస్తున్న యువకుడిపై ఎలాంటి ఆధారాలు లేకుండా ఘటన జరిగిన తర్వాత రౌడీ షీట్లు ఎలా తెరుస్తారు?" అని ఆయన ప్రశ్నించారు. వారిపై గతంలో ఏవైనా కేసులుంటే ఉండొచ్చని, కానీ వాటికి ఈ ఘటనకు ఏం సంబంధమని నిలదీశారు. కరీముల్లా అనే 21 ఏళ్ల యువకుడిపై ఎలాంటి పాత కేసులు లేవని ఆయన స్పష్టం చేశారు. బాధితుల కుటుంబాల్లో చదువుకున్న వాళ్లు ఉన్నారని... రాకేష్ చెల్లెలు ఇంజనీర్ అని, రాకేష్ కూడా పాలిటెక్నిక్ మెకానికల్ చదివాడని జగన్ గుర్తుచేశారు. ఇలాంటి వారి పరువు తీస్తూ, నడిరోడ్డు మీద కొట్టి, పబ్లిక్ షేమింగ్ చేయడం ధర్మమేనా అని ప్రశ్నించారు. పోలీసులు తమ తప్పును కప్పిపుచ్చుకోవడానికి, బాధితులపై సంఘ విద్రోహ శక్తులు, నేరస్తులు, గంజాయి బ్యాచ్, రౌడీలుగా ముద్ర వేస్తున్నారని ఆయన ఆరోపించారు. మంగళగిరికి చెందిన వారిని తెనాలికి తీసుకొచ్చి కొట్టడం వెనుక ఆంతర్యమేమిటని, ఇది పోలీసులు చెబుతున్నవన్నీ అవాస్తవాలని చెప్పడానికి నిదర్శనం కాదా అని జగన్ వ్యాఖ్యానించారు. ఈ మొత్తం ఘటనపై సమగ్ర విచారణ జరిపి, దోషులైన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## వర్షాలే వర్షాలు..
# వచ్చే 3 రోజులు ఏపీలో వాతావరణం

మొదటి పేజి తరువాయి

అమరావతి : నైరుతి రుతుపవనాలు తెలుగు రాష్ట్రాల్లో విస్తరిస్తున్నాయి.. వీటి ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో వాతావరణ శాఖ అలర్ట్ జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో వచ్చే మూడు రోజులు వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది.. ఈ మేరకు మంగళవారం ప్రకటన విడుదల చేసింది. ఆంధ్ర ప్రదేశ్ - యానంలో దిగువ ట్రోపో ఆవరణములో నైరుతి - పశ్చిమ దిశగా గాలులు వీస్తున్నాయి. వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు ఈ కింది విధంగా ఉన్నాయి.

ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ యానాం - దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్:-

మంగళవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా జల్లులు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశముంది. బలమైన ఈదురు గాలులు గంటకు 30-40 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది. వేడి, తేమతో కూడిన అసౌకర్యమైన వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది. బుధవారం, గురువారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు బలమైన ఈదురు గాలులు గంటకు 30-40 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది. వేడి, తేమతో కూడిన అసౌకర్యమైన వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది.

### రాయలసీమ:-

మంగళవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా జల్లులు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశముంది. బలమైన ఈదురు గాలులు గంటకు 30-40 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది. బుధవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 30-40 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది. గురువారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా జల్లులు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశముంది. బలమైన ఈదురు గాలులు గంటకు 30-40 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది. గమనిక : రాగల నాలుగు రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు లో క్రమముగా 2 - 3 డి%జ% పెరిగే అవకాశముంది.

## మహోన్నత ఆశయంతో
# ఇందిరా డెయిరీ ఏర్పాటు

మొదటి పేజి తరువాయి

మధిర : మధిర నియోజకవర్గంలో గొప్ప ఆశయంతో చేపట్టిన కార్యక్రమం ఇందిరా డెయిరీ అని, అధికారులు మనస్ఫూర్తిగా పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ సీఎం ఆర్థిక ప్రణాళిక విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. మంగళవారం మధిర క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజిమిల్ ఖాన్ తో కలిసి, డిఆర్డీవో, వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. ఇందిరా డెయిరీ పథకంలో ప్రతి లబ్ధిదారునికి రెండు గేదెలు అందజేయాలని, సభ్యులు ఎటువంటి కాంట్రిబ్యూషన్ చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు. కాంట్రిబ్యూషన్ కు సంబంధించి సభ్యులకు అధికారులు స్పష్టమైన సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. ఇందిరా డెయిరీ సభ్యులకు భూమి ఉండాలన్న నిబంధన ఏదీ లేదని, అసలు గేదెలు లేనివారికి ఈ పథకంలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. రానున్న ఐదు నెలల లోపు నియోజకవర్గ వ్యాప్తంగా పూర్తిస్థాయిలో ఇందిరా డెయిరీ పథకం ప్రారంభం కావాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు.

### ఎర్రగడ్డ మానసిక రోగుల ఆసుపత్రిలో తీవ్ర విషాదం.. ఒకరు మృతి, 30 మందికి సీరియస్

పనులు వేగవంతం చేసేందుకు గేదెల కొనుగోలుకు పెద్ద సంఖ్యలో అధికారుల బృందాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ముజిమిల్ ఖాన్ ను ఆదేశించారు. గేదెల కొనుగోలు బృందంలో తప్పనిసరిగా ఒక విజిలెన్స్ అధికారి ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం నియోజకవర్గంలో ఉన్న గేదెలు, కొత్తగా రాబోతున్న గేదెలు వాటికి అవసరమైన పచ్చి గడ్డి, ఎండు గడ్డి వివరాల సమీక్ష నిర్వహించారు. పెద్ద సంఖ్యలో గడ్డి అవసరం ఉన్న నేపథ్యంలో నిరుద్యోగులకు గడ్డి సరఫరాకు అవసరమైన అన్ని సహాయ చర్యలు చేపట్టి వారికి ఉపాధి తో పాటు పెద్ద సంఖ్యలో వస్తున్న గేదెలకు గడ్డిని సకాలంలో అందించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. పథకం పకడ్బందీగా చేపట్టి పటిష్ట కార్యాచరణతో ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ సమీక్ష లో డిఆర్డీవో సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, డిటిడబ్ల్యుఓ విజయలక్ష్మి, ఎల్ డి ఎం శ్రీనివాస రెడ్డి, డివిహెచ్ఓ శ్రీనివాస రావు, డీఏఓ పుల్లయ్య, డిబిసిడిఓ జ్యోతి, ఇడి ఎస్సీ కార్పొరేషన్ నవీన్ బాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ప్రక్షాళనతోనే ఏపీ వర్సిటీల పునరుత్తేజం

రాష్ట్రంలో ఉన్నత విద్యారంగం గత ఐదేళ్ళ వైసీపీ ప్రభుత్వంలో భ్రష్టుపట్టిపోయింది. ఆ ఫలితాల్ని ఇప్పుడు రాష్ట్ర ప్రజలు అనుభవిస్తున్నారు. ఈ పరిస్థితుల నుంచి ఉన్నత విద్యారంగాన్ని ప్రక్షాళన చేసే పనిలో రాష్ట్ర ప్రభుత్వం తలమునకలై ఉంది. బ్రిటీష్ పాలన నుంచి ఈ రాష్ట్రంలో విజయవంతంగా నడుస్తున్న చరిత్ర కలిగిన ఎయిడెడ్ కళాశాలల వ్యవస్థను వైసీపీ ప్రభుత్వం నాశనం చేసింది. యూజీ అధ్యాపకుల్లో తమకు ఇష్టమైన కొందరిని తీసుకెళ్ళి డిప్యుటేషన్ మీద యూనివర్సిటీల్లో పీజీ కోర్సుల టీచింగ్‌లో నియమించారు. ఏపీ యూనివర్సిటీల చట్టం, అకడమిక్ సెనేట్ల నియమావళిని పట్టించుకోలేదు. పైగా ఈ అధ్యాపకుల్ని ఎన్ఐఆర్ఎఫ్, నాక్ కమిటీల ముందు ప్రొఫెసర్లుగా చూపించారు. అప్పటి ఉన్నత విద్యామండలి ఛైర్మన్ హేమచంద్రారెడ్డి, ఆ శాఖ మంత్రి ప్రమేయం లేకుండా మొత్తం ఉన్నత విద్యారంగంలో ఆధిపత్యం చలాయించారు. ఆయన ముఖ్యమంత్రికి బంధువు కావడంతో రాష్ట్రంలో ఉన్నత విద్యామండలి పరిధిలో విధులు నిర్వహించే ఏ వ్యక్తీ నోరు మెదప లేదు. ఈయనకి తోడు విజయసాయిరెడ్డి దన్నుతో అప్పటి ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ పీవీజీడీ ప్రసాదరెడ్డి తన ఇష్టానుసారం వ్యవహరించారు. ఎయిడెడ్ అధ్యాపకుల్ని విశ్వవిద్యాలయంలోకి తీసుకొచ్చి గందరగోళం సృష్టించారు. మచిలీపట్నం కృష్ణా యూనివర్సిటీ నుంచి ఇద్దరు జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను ఆంధ్ర విశ్వవిద్యాలయానికి బదిలీ మీద తీసుకొచ్చారు. వీరికి మచిలీపట్నంలో ఒక్కొక్కరికీ పది మంది చొప్పున పిహెచ్.డి. పరిశోధకులు కూడా ఉన్నారు. ఈ నిర్ణయం ముందు సహాయక ఆచార్యుల ఉద్యోగాల భర్తీలో ఓపెన్ కేటగిరీ పోస్టుల రోస్టర్ పాయింట్లకి అడ్డంకిగా మారుతుంది. దీంతో ఆశావహులు న్యాయస్థానాల్ని ఆశ్రయిస్తారు. వీటిని ఇప్పటికైనా సంస్కరించకపోతే రాష్ట్రం మొత్తం భర్తీ ప్రక్రియకు ముప్పు వాటిల్లుతుంది. ఏయూ మాజీ వీసీ ప్రసాదరెడ్డి అవినీతి కార్యకలాపాల మీద ప్రభుత్వం విజిలెన్స్ విచారణ చేపట్టనున్నట్టు హెచ్ఆర్డీ మంత్రి నారా లోకేష్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా శాసనమండలిలో ప్రకటించారు. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ప్రొఫెసర్ శ్రీకాంత్ రెడ్డి అవినీతి దారిలో అడ్డగోలుగా వెళ్ళారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి, మాజీ ముఖ్యమంత్రి ఓఎస్డీ ధనంజయరెడ్డి సతీమణిని కూకట్‌పల్లి జేఎన్టీయూ నుంచి తిరుపతి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఫిజిక్స్ విభాగంలోకి సరాసరి ప్రొఫెసర్‌గా నియమించేశారు. ఇవన్నీ యూజీసీ, ఏపీ యూనివర్సిటీ చట్టాన్ని ధిక్కరించడమే కాకుండా, ఉన్నత విద్య, పరిశోధన విలువల్ని మంటగలపడమే అవుతుంది. ప్రభుత్వం మొత్తంగా మకిలిని కడిగితేనే ప్రక్షాళన జరిగినట్టు. లేకుంటే గత ప్రభుత్వ అవినీతి, అక్రమ మరకల మీద రంగులు పూసినట్టవుతుంది. వైసీపీ ప్రభుత్వ తప్పిదాల మీద విచారణ జరిగితీరాలి. అప్పుడే ఉన్నత విద్యావంతులయిన మేధావులు, నిరుద్యోగులు సంతృప్తి వ్యక్తం చేస్తారు. విజయనగరం జేఎన్టీయూ నుంచి ఒక అధ్యాపకుడిని డిప్యుటేషన్ మీద తీసుకొచ్చి జవాబు పత్రాల వాల్యుయేషన్ ఇన్‌చార్జిగా నియమించారు. అతనితో వాల్యూయేషన్, రీ వాల్యూయేషన్లలో చాలా తప్పులు చేయించారని వర్సిటీ వర్గాల్లో తీవ్రప్రచారం జరిగింది. ఐపీఎస్ అధికారి సంజయ్ ఎంటెక్ పరీక్షలను వేరే వ్యక్తులతో పరీక్షలు రాయించి, ప్రథమశేణి మార్కులతో ఆయనను పాస్ చేశారు. అంతేగాక వీసీ ప్రసాదరెడ్డి పాలనకు వ్యతిరేకంగా ఉన్న విద్యార్థి నాయకుల్ని ముందస్తు అరెస్టులు చేయించి, స్నాతకోత్సవంలో అతిరథ, మహారథుల సమక్షంలో సంజయ్‌కి డిగ్రీ ప్రదానం చేశారు. ఇటువంటి అతిక్రమణలు ఇంకా ఎన్నో ఉన్నాయి. ఈ ఘటనలన్నీ గత ప్రభుత్వంలో మీడియాకి ఎక్కాయి. అయినా అప్పటి ప్రభుత్వం వీటిని లెక్కచేయలేదు. అప్పటి పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఎగ్జామినేషన్ డీన్, ప్రస్తుత ప్రభుత్వంలో గత ఏడాది జూల్కెలో ఒక యూనివర్సిటీకి ఇన్‌చార్జి వైస్ ఛాన్సలర్‌గా నియమితులయ్యారు. ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యారంగాన్ని ఇప్పటి వరకు పట్టిపీడిస్తున్న సమస్యల్ని పరిష్కరించి, వర్సిటీల ప్రక్షాళనకు ప్రభుత్వం వెళ్లవలసి ఉంది. గత ప్రభుత్వ తప్పిదాల్ని వెలికితీసి, వాటిని సరిచేయాలి. రూల్ ఆఫ్ రిజర్వేషన్, రోస్టర్ పాయింట్ వంటి సమస్యల్ని ముందుగానే నివారించాలంటే ఇవన్నీ జరగాలి. లేకుంటే విశ్వవిద్యాలయాల్లో ఉద్యోగ ప్రకటనలన్నీ న్యాయస్థానాల్లో అపరిష్కృతంగా మిగిలిపోతాయి. 2017, 18 సంవత్సరాల్లో తెలుగుదేశం ప్రభుత్వం స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించి కూడా ఉద్యోగాల భర్తీ నిలిచిపోవడానికి ఈ తప్పిదాలే కారణం. ఇప్పటికీ ఈ కేసులు సుప్రీంకోర్టులో కొనసాగుతున్నాయి. వైసీపీ ప్రభుత్వం 2023లో ఎన్నికల షెడ్యూల్‌కు నాలుగు నెలల ముందు విశ్వవిద్యాలయాల్లో ఆచార్యుల భర్తీకి బూటకపు ప్రకటన విడుదల చేసింది. మూలిగే నక్కమీద తాటిపండు పడినట్టు నిరుద్యోగుల నుంచి ఫీజుల రూపేణా కోట్లాది రూపాయిల డబ్బు కొల్లగొట్టేసింది. దీని మీద కూడా ప్రస్తుత ప్రభుత్వం విచారణ కమిటీ వేసి, నిజానిజాలు వెల్లడించాలి. రాష్ట్ర విభజన తరువాత ఇక్కడి విశ్వవిద్యాలయాల్లో ఆచార్యుల ఉద్యోగాల భర్తీ జరగనేలేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2014కి ముందు అప్పటి ప్రభుత్వం భర్తీ చేసిన ఒక జనరల్, మరో ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ ఉద్యోగాల భర్తీలో వచ్చిన ఆచార్యులు మాత్రమే ఇప్పుడు ఉన్నారు. రాష్ట్ర విశ్వవిద్యాలయాల్ని సమర్థవంతంగా నడపాలంటే ఈ అరకొర ఆచార్యుల సంఖ్య సరిపోదు.

## సంయమనం అవసరం




నెత్తురు చిందకుండా, నష్టం జరగకుండా యుద్ధం సాగుతుందనీ, ముగుస్తుందనీ ఎవరూ అనుకోరు. ప్రత్యర్థిని చిత్తు చేద్దామని ఇరుపక్షాలూ విశ్వప్రయత్నం చేస్తాయి. కానీ అనేక కారణాలవల్ల ఎవరో ఒకరినే విజయం వరిస్తుంది. ఇందులో సరైన అంచనాలకు రాలేకపోవటం దగ్గరనుంచి స్థానిక వాతావరణ స్థితిగతుల వరకూ చాలా వుంటాయి. ఈ సంగతి తెలిసి కూడా మన విపక్షాలు, ప్రత్యేకించి కాంగ్రెస్ మొన్నటి 'ఆపరేషన్ సిందూర్'లో మనకు కలిగిన నష్టాలగురించి వెంటనే వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నాయి. యాదృచ్ఛికంగానే కావొచ్చుగానీ... మన రక్షణ దళాల చీఫ్ జనరల్ అనిల్ చౌహాన్ శనివారం సింగపూర్‌లో మాట్లాడుతూ మన దళాలు చేసిన కొన్ని 'వ్యూహాత్మక తప్పిదాల' కారణంగా జెట్ విమానాలు కోల్పోయామని చెప్పటం వివాదాస్పదమైంది. ఆ అంశాన్ని ప్రభుత్వ పెద్దలకు వదలటం లేదా వారితో చర్చించి ఎప్పుడు ఏ విధంగా చెప్పాలో సలహా తీసుకోవటం సరైన విధానం. విదేశీ గడ్డపై చెప్పటమైతే ఎంతమాత్రమూ సరికాదు. పైగా ఆయన సింగపూర్ వెళ్లింది ఏటా జరిగే అంతర్ ప్రభుత్వాల భద్రతా వ్యవహారాలపై నిర్వహించే 'షాంగ్రీ లా డైలాగ్' కోసం. అందులో పాకిస్తాన్ త్రివిధ దళాల చీఫ్ కూడా పాల్గొన్నారు. ఒకపక్క మన ఎంపీల అఖిలపక్ష బృందాలు పాకిస్తాన్ ఆగడాల గురించీ, వాటిని నిలువరించక తప్పని స్థితి గురించీ వివరించటానికి వేర్వేరు దేశాల్లో పర్యటిస్తున్నాయి. కనుక జనరల్ చౌహాన్ ప్రకటన ఏ రకంగా చూసినా సమయం, సందర్భం లేనిది. కొందరు మాజీ సైనికాధికారులూ, నిపుణులూ చెప్పినట్టు పాకిస్తాన్‌కు మన దళాలు కలిగించిన భారీ నష్టంతోపాటు దీన్నీ చెప్పివుంటే ఇంత వివాదమయ్యేది కాదేమో! గత నెల 7 నుంచి పదో తేదీ వరకూ సాగించిన దాడుల్లో మన నష్టం ఏపాటో చెప్పాలని విపక్షాలు కోరుతున్నాయి. దాడి చేయటానికొచ్చిన రఫేల్ యుద్ధ విమానాలను కూల్చేశామని పాకిస్తాన్ ప్రభుత్వం చేసిన ప్రచారం ఆధారంగా కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ ఈ డిమాండ్ మొదలుపెట్టారు. మన సైనిక దళాలు సాధిస్తున్న విజయాలను ఎన్డీయే ప్రభుత్వం తన సత్తాకు ప్రతీకగా చెప్పుకోవటాన్ని నిరోధించేందుకు విపక్షాలు ఈ ప్రయత్నం చేసివుండొచ్చు. కానీ ఎప్పుడు ఎక్కడ ఎలా దాడిచేయాలనే అంశాలను పూర్తిగా త్రివిధ దళాలకు అప్పగించాక వాటిపై అనుకూలంగా లేదా వ్యతిరేకంగా మాట్లాడటం ఎవరు చేసినా తప్పే. యుద్ధంలో తొలి క్షతగాత్ర సత్యమేనంటారు. ఎందుకంటే అవతలి పక్షాన్ని చావుదెబ్బ తీశామని, అనేకమంది శత్రు సైనికుల్ని హతమార్చామని, కీలక స్థావరాలు ధ్వంసం చేశామని ప్రభుత్వాలు చెప్పటం ప్రపంచంలో ఎక్కడైనా వున్నదే. యుద్ధం ముగిసిన కొన్నాళ్లకుగానీ వాస్తవ గణాంకాలు బయటకు రావు. మన విపక్షాలు అంతవరకూ ఆగలేకపోయాయి. పాక్ మీడియా వార్తల్ని విశ్వసించి మన ప్రభుత్వాన్ని నిలదీయటం మొదలుపెట్టాయి. ఇదంతా రాజకీయంగా బీజేపీకి లాభిస్తుందన్న ఆందోళనే దీనికి కారణం. ఎప్పుడూ లేనివిధంగా 'ఆపరేషన్ సిందూర్' సమయంలో సామాజిక మాధ్యమాల్లో, చానెళ్లలో మన సేనలు పాకిస్తాన్ నగరాలను నేలమట్టం చేయటం మొదలుకొని పలు విజయాలు సాధించినట్టు ప్రచారం సాగింది. ఇదెంత ముదిరిందంటే... ఒక దశలో మన ప్రభుత్వం ఖండించాల్సి వచ్చింది కూడా. మరోపక్క యుద్ధంవల్ల కలిగే అనర్థాల గురించి చెప్పిన మాజీ సైనికాధికారులనూ, వారి కుటుంబసభ్యులనూ దూషించటం, ఉగ్రవాదుల దుర్మార్గానికి భర్తను కోల్పోయిన యువతి ముస్లింలపై ద్వేషం వద్దని అన్నందుకు ఆమెను దుర్భాషలాడటం వంటి వైపరీత్యాలూ చోటుచేసుకున్నాయి. కొందరైతే దాడులు నిలిపేస్తున్నట్టు ప్రకటించిన మన విదేశాంగ శాఖ కార్యదర్శిపైనా, ఆయన కుటుంబసభ్యులపైనా నోరుపారేసుకున్నారు. యుద్ధకాలంలో ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఇచ్చే సూచనలనూ, సలహాలనూ పాటించటం తప్ప ఉన్మాదం ఆవహించినట్టు ఊగిపోవటం సరైంది కాదు. ఇందువల్ల మన జవాన్లకు వీసమెత్తు ఉపయోగం లేదు సరికదా... ప్రజల్లో తప్పుడు భావాలు వ్యాప్తి చెందే ప్రమాదం వుంటుంది. దాడులు ఎప్పుడు మొదలెట్టాలో, ఎప్పుడు ఆపాలో, ఏ దశలో ఏం చేయాలో నిర్ణయించటానికి ప్రభుత్వం ఉన్నప్పుడు గుంపులు అత్యుత్సాహాన్ని ప్రదర్శించటం అనర్థదాయకం. చౌహాన్ చెబుతున్న ప్రకారం నాలుగు రోజుల దాడుల్లో తొలి రెండు రోజులూ మనకు నష్టం వాటిల్లింది. వెంటనే లోపాలు గుర్తించి సరిచేసుకోవటం పర్యవసానంగా ఆ తర్వాత మన జెట్ విమానాలు శత్రు స్థావరాలను ధ్వంసం చేయగలిగాయని ఆయన అన్నారు. ఏ లోపమూ చోటుచేసుకోకుండా, ఏ నష్టమూ జరగకుండా మనం కోరుకున్న ప్రకారం అంతా జరిగిపోవాలనుకునేవారికి ఇది నిరాశ కలిగించవచ్చు. బీజేపీ అగ్ర నాయకులంతా ఈ విజయాలను తమ వ్యక్తిగత ఖాతాలో వేసుకోవటం కాంగ్రెస్ పార్టీకి కంటగింపు కావొచ్చు. కానీ దేశ రక్షణకు సంబంధించిన అంశాల్లో సంయమనం పాటించటం అందరి బాధ్యత. దాడులు ప్రారంభించటానికి ముందు అఖిలపక్ష సమావేశం నిర్వహించి వారి మద్దతు కోరిన ప్రభుత్వం ముగించటానికి ముందు కూడా ఆ పనే చేసివుంటే బాగుండేది. కనీసం మన దళాలు సాధించిన విజయాలు, మన నష్టాల గురించి ఈ నెల్నాళ్లలోనైనా అఖిలపక్షం నిర్వహిస్తే సమస్య తలెత్తేది కాదు. ఇప్పటికైనా మించిపోయింది లేదు. ఈ తరహా ఉదంతాలు ఇకపై పునరావృతం కాకూడదనుకుంటే కేంద్రం ఆ పని చేయాలి. అందులో అధికార, విపక్షాల వ్యవహారశైలి గురించీ, కొన్ని శక్తులనుంచి అతిగా వచ్చిన స్పందనల గురించీ తన వైఖరేమిటో చెప్పాలి. కష్టకాలంలో సంయమనం పాటించటం ఎంత

## డాలస్‌లో గులాబీ సంరంభం



జూన్ 2 అంటే బిగించిన పిడికిలి తెలంగాణ భౌగోళిక పటంగా పరిణమించిన రోజు. ఆత్మగౌరవ పోరాటం అద్వితీయ విజయం సాధించి న రోజు. రాజకీయంగా తెలంగాణ పతాకం రెపరెపలాడిన రోజు. ఈ సారి ఈ పండుగ రెండు విధాలా ప్రాముఖ్యాన్ని సంతరించుకున్నది. రాష్ట్ర అవతరణం రోజున, రాష్ట్రాన్ని సాధించిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ కలిపి జరుపుకోవడం విశేషమైతే, ఈ అపురూప కలయికకు అమెరికాలోని డాలస్ వేదిక కావడం మరో విశేషం. తెలంగాణ పోరాటం ఈ గడ్డ మీద జరిగినా దేశ దేశాల్లోని తెలంగాణ బిడ్డలు చేపట్టిన సంఘీభావ కార్యక్రమాల అండదండలు అసామాన్యమైనవి. ఉద్యమానికి వారు కలిగించిన ఉత్తేజం అద్వితీయమైంది. తెలంగాణ ఎన్నారైల పోరాటదీప్తిని గౌరవించుకుంటూ డాలస్‌లో నిర్వహించిన భారీ సభ తెలంగాణకు ఓ మూలమలుపు. అదొక మహా సంరంభం. మహత్తర సందర్భం. విశ్వవేదికపై జరిగిన తెలంగాణ అలయ్ బలయ్. డాలస్ సభ బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు ఆత్మీయ నీరాజనాలెత్తింది. అమెరికాలోని పలు నగరాలతోపాటుగా ఇతర దేశాల నుంచి పెద్దసంఖ్యలో వచ్చిన ఎన్నారైలు హాజరైన ఆ సభలో ఆయనకు లభించిన స్వాగత సత్కారాలు అపురూపమైతే, అద్భుతమైన రీతిలో ఆయన చేసిన ప్రసంగం ఓ మైలురాయిగా నిలుస్తుంది. తెలంగాణ మట్టి పరిమళాన్ని గుర్తు చేస్తూ 'జననీ జన్మభూమిశ్చ' అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించారు కేటీఆర్. మారిన పరిస్థితుల్లో మరో పోరాటానికి సన్న ద్ధం కావాలని దిశానిర్దేశం చేశారు. బీఆర్ఎస్ అభిమానుల్లో నూతనోత్సా హం కలిగించారు. 'తెలంగాణ గాలివాటంగా వచ్చిన రాష్ట్రం కాదు. సుదీ ర్ఘ యాతనలు, అమరుల త్యాగాలతో రాష్ట్రాన్ని సాధించుకున్నం. సాధించుకున్న రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అగ్రస్థాయిలో నిలుపుకొన్నం. తెలంగా ణ విఫల రాష్ట్రం అవుతుందని, పాలించడానికి నేతలున్నారా అని గేలి చేసినవారే తమకు కూడా తెలంగాణలోని నేతల వంటి పాలకులుంటే బాగుండనే రీతిలో ప్రశంసలందుకున్నాం' అని గుర్తుచేశారు. కానీ, నేడు పరిస్థితి తారుమారైంది. మాయదారి హామీల మోసకారి పాలనలో రాష్ట్రం చీకట్లలోకి జారుకున్నది. ప్రజలు ఆగమాగమైపోతున్న రు. అవస్థలు పడుతున్నరు. కేసీఆర్ పాలన నాటి మంచిరోజులను పదే పదే గుర్తుచేసుకుంటున్నరు. ఈ నేపథ్యంలో కేటీఆర్ తన చల్లని మాటల తో గుండెదిటవు కల్పించారు. తెలంగాణలో మళ్లీ వెలుగులు విరజిమ్మే రోజు ఎంతో దూరంలో లేదని కేటీఆర్ ఢంకా బజాయించారు. మరో మూడేండ్లలో మళ్లీ కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి తీరుతుందని భరోసా కల్పించారు. బిడ్డ మళ్లీ తల్లి ఒడికి చేరుతుందని భావగర్భితంగా చాటిచెప్పారు. కేటీఆర్ తన ప్రసంగాన్ని రాజకీయాలకే పరిమితం చేయకుండా ఎన్నారైలతో బీఆర్ఎస్ అనుబంధాన్ని ప్రత్యేకంగా స్మరించుకున్నారు. సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులను, విశేషించి ఏఐని అందిపుచ్చుకోవాలని పిలుపునివ్వడం గమనార్హం. అంతేకాకుండా అటు అమెరికాతో పాటుగా దేశ దేశాల వలస విధానాల్లో వస్తున్న పెనుమార్పుల వల్ల తెలంగాణ బిడ్డలకు ఎదురవుతున్న సమస్యలనూ ప్రస్తావించారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా బీఆర్ఎస్ ఎల్లవేళలా, అన్నివిధాలా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. తెలంగాణకు సేవచేయడం బరువు కాదని, అది తమ బాధ్యతని కేటీఆర్ చెప్పడం కొసమెరుపు

## విద్య హక్కా.. అమ్మకానికి కొనే వస్తువా?

ఒక దేశం పురోగతిని నిర్ణయించే అత్యంత కీలకమైన అంశం.. 'విద్య'. కానీ, ఆ విద్యే ఇప్పుడు పేదలపై పెనుభారం అవుతోంది. ప్రతి ఏడాది రాష్ట్రంలో విద్యా సంవత్సరం ప్రారంభం అనగానే ప్రారంభమయ్యే ఫీజుల దండయాత్ర, నిబంధనలు లెక్కచేయని ప్రైవేట్ స్కూళ్ల వ్యవహారం ఒక క్రమంగా ఏర్పడిన విద్యా వ్యాపార మాఫియా రూపాన్ని స్పష్టంగా చూపుతోంది. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం అసమర్థతతోనే కాదు, అమాయకత్వంతోనూ విలవిల్లాడుతున్నారు. సమాజం నడిచే దారిలో అంధకారపు గోడలా నిలిచిన ఈ విద్యా దోపిడీ ప్రభుత్వ అధికారుల మౌనంతో మరింత బలపడుతోంది. విద్యను వాణిజ్యమయ్యే చీకటి గుహల నుంచి వెలికి తీయాల్సిన బాధ్యత మనందరిదీ.

కేరళలో కోట్ల సంఖ్యలో లాటరీ టికెట్ల అమ్మకం.. ఎందుకో తెలుసా?

నిబంధనలు ఉన్నా, నిబంధించే వాళ్లే లేరనే అసహాయత తల్లిదండ్రుల కన్నీళ్లలో ప్రతిబింబిస్తోంది. 'విద్యా హక్కు చట్టం' ఉన్నా, ఆ హక్కు కేవలం పుస్తకాలకే పరిమితమైంది. ప్రస్తుతం విద్య, హక్కుగా కాకుండా, ధనవంతులకు మాత్రమే దక్కే విలాస వస్తువుగా మారిపోయింది. ఈ నేపథ్యంలో, ప్రశ్నించాల్సిన సమయం ఇదే.. ప్రజలు మేలుకోవాల్సిన వేళ ఇదే. విద్యను వాణిజ్యపు చీకటి గుహల నుంచి వెలికితీయాల్సిన బాధ్యత మనందరిదీ. ఎందుకంటే.. విద్య విక్రయించేది కాదు %-% వికాసించాల్సింది! ఈ తతంగం ప్రతియేటా పునరావృతమవుతూనే ఉంది. దీన్ని తక్షణం చట్ట పరంగా, ప్రజాపరంగా, నైతికంగా అణిచివేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఆర్థిక శక్తిలో 4వ స్థానం గొప్పదే.. కానీ
పునరావృతమవుతున్న విద్యా దోపిడీ..

కేవలం విద్యా సంవత్సర ప్రారంభంలో కొద్ది రోజుల పాటు మాత్రమే విద్యార్థి సంఘాలు నిరసనలు చేస్తూ కనిపిస్తాయి. అవి చాలావరకు సంక్షిప్త నిరసనలూ, తాత్కాలిక ఒప్పంద చలనాలుగా మారిపోతూ, మౌలికంగా వ్యవస్థను ఎదిరించలేకపోతున్నాయి. తల్లిదండ్రుల ఆర్థిక బంధనాలు, నిస్సహాయత ఇవన్నీ కలిసి ఒక నాటకంలా ప్రతి సంవత్సరం జరుగు తున్నాయి. ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉండటంతో, ప్రైవేట్ యాజమాన్యాల ఇష్టారాజ్యమే చెల్లుతోంది. నాణ్యతా ప్రమాణాలెరుగని స్కూల్లు ఒలింపియాడ్, టెక్నో, ఈ-టెక్నో, ఇంటర్నేషనల్ వంటి ఆర్భాట పదాలతో తల్లిదండ్రులను మభ్యపెడుతూ, తమ పాఠశాలల్లోనే పుస్తకాలు, యూనిఫామ్స్, రవాణా ఫీజులు, స్టేషనరీని అధిక ధరలకు విక్రయిస్తూ దోపిడీకి పాల్పడుతున్నాయి. ప్రతి సంవత్సరం ఈ అన్యాయపు తతంగం ఒక నిశ్చల దృశ్యంగా పునరావృతమవుతూనే ఉంటుంది. సమాజంలో మేధావులు, మానవ హక్కుల వేత్తలు నిర్లక్ష్యం చేయడం వల్ల ఫీజు దోపిడీ ఎటువంటి అడ్డుకట్ట లేకుండా విస్తరిస్తోంది. ఇది ఒక 'విద్యా అత్యాచారం' మాత్రమే కాదు. సమాజ హక్కుల పట్ల నిర్లక్ష్యం, ప్రభుత్వాల వైఫల్యానికి నిదర్శనం.




ఇది వెన్నుపోటు కాదు.. చీకటి అధ్యాయానికి ముగింపు దినం!
విద్య హక్కా.. అమ్మకానికి కొనే వస్తువా?

విద్య, ఆర్థిక సామర్థ్యంగా కొనుగోలు చేసే వస్తువు కాదు. ఇది ప్రతి పౌరుడి మౌలిక హక్కు. మన భారత రాజ్యాంగం ఆర్టికల్ 21ద్వారా 6%-%14 ఏళ్ల పిల్లలందరికీ ఉచిత, తప్పని సరి విద్యను హామీ ఇస్తోంది. అయినా, ప్రస్తుత పరిస్థితుల్లో ఇది కేవలం 'కాగితపు హక్కు'గా మిగిలిపోతోంది. ప్రత్యేకించి తెలంగాణలో ప్రతీ విద్యా సంవత్సరం ప్రారంభం వేళ ప్రైవేట్ పాఠశాలలు చేసే ఫీజు దోపిడీ, నిబంధనల ఉల్లంఘన, అధిక ధరల పుస్తకాలు, యూనిఫాంల పేరుతో జరుగుతున్న వ్యాపారం ఇవన్నీ మౌలిక విద్యా హక్కుకే సవాలు విసురు తున్నాయి. ఈ పరిస్థితులపై స్పందించకుండా, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రభుత్వం విద్యను వాణిజ్య మాఫియాల చేతుల్లో పెట్టేసినట్టే. నాణ్యత, సమానత్వం, సామర్థ్యానికి బదులు ఇప్పుడు స్కూల్ ఎంపిక 'ధన సామర్థ్యం' ఆధారంగా మారిన దుస్థితి ఏర్పడింది. దీన్ని ప్రశ్నించకపోతే, ఆర్థికంగా వెనుక బడిన తరగతులు విద్య నుండి పూర్తిగా తప్పించబడే ప్రమాదం ఉంది. విద్యను హక్కుగా కాక, ఖరీదైన వస్తువుగా మారుస్తున్న ఈ వ్యవస్థపై చర్చలు జరగడం లేదు.

ఈ రైతులు అలుపెరగని బాటసారులు..
ప్రభుత్వ నియంత్రణ అవసరం!

తెలంగాణలో ప్రైవేట్ పాఠశాలల ఫీజు దోపిడీ, నిబంధనల ఉల్లంఘనలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా, నిస్సహాయంగా వ్యవహరిస్తోంది. అనుమతుల లేకుండా ఫీజుల వసూలు, గుర్తింపు నిబంధనల ఉల్లంఘనపై చర్యల్లో వైఫల్యం కనిపిస్తోంది. అధికారులు జారీ చేసిన నోటీసులు అమలుకాక, డీఈఓ, ఆర్‌జేడీ స్థాయిలో పర్యవేక్షణ తక్కువగా ఉంది. ప్రభుత్వ పాఠశాలలు బలహీనంగా ఉండటంతో తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలవైపు మొగ్గుతున్నారు. మౌలిక వసతులు, బోధన నాణ్యత, భద్రతలో ప్రభుత్వ పాఠశాలలు పోటీ చేయలేకపోతున్నాయి. ప్రభుత్వం విద్యను హక్కుగా కాపాడకుండా, వాణిజ్య వస్తువు గా మలచడంపై విమర్శలు వస్తున్నాయి. 2017లో ఏర్పాటైన నివేదికలు అమలు కావడం లేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అధిక ఫీజుల నియంత్రణకు పూర్తి అధికారాలతో కమిషన్ ఏర్పాటు చేయాలి. విద్యాహక్కు చట్టాన్ని పూర్తిగా అమలు చేయాలి. ప్రభుత్వ పాఠశాలలను బలపరచాలి. పాఠశాలలపై పబ్లిక్ ఆడిట్, పారదర్శకత పెంచాలి. ప్రత్యేక విద్యా మానిటర్‌లతో పాటు డీఈఓ, ఆర్‌జేడీలు పర్య వేక్షణను పటిష్టంగా నిర్వహించాలి. తరచూ ఆడిట్‌లు, ఫీజు సమీక్షలు జరపాలి. ఫీజు లెక్కలను ప్రతినెలా బ్యాలెన్స్ షీట్ రూపంలో ప్రభుత్వానికి అందించేలా చేయాలి. అన్ని జిల్లాల్లో ప్రత్యేక ఫిర్యాదుల కేంద్రాలు, ఆన్‌లైన్ పోర్టల్ ఏర్పాటు చేయాలి. పేరెంట్ ఆన్ బోర్డింగ్ కమిటీలు ఉండాలి. ఉల్లం ఘనలు, దోపిడీపై శిక్షార్హ చర్యలు, లైసెన్స్ రద్దు చేపట్టాలి. విద్యారంగానికి ప్రత్యేక న్యాయవ్యవస్థ ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ బాధ్యత విషయంలో ప్రజా ఉద్యమం, న్యాయ ఒత్తిడి, శాసన మార్గాల ద్వారా ఒత్తిడి చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

# ఉన్నత విద్యకు ప్రాథమిక విద్యయే పునాది

పి ఆర్ టి యు నడికుడ మండల

శాఖ అధ్యక్షుడు అచ్చ సుదర్శన్

ప్రాథమిక పాఠశాలల పట్ల వివక్ష తగదు.

ప్రాథమిక పాఠశాలలో ప్రతి తరగతి గదికి ఒక

ఉపాధ్యాయున్నీ నియమించాలి.

ప్రతి ప్రాథమిక పాఠశాలకు

పి.ఎస్.హెచ్.ఎమ్ ను నియమించాలి.






పరకాల/నడికూడ (**కదిలించే వార్త**) **జూన్ 03:** రాష్ట్ర ప్రభుత్వం మిగులు టీచర్లను సర్దుబాటు చేయాలనే ఉద్దేశంతో తీసుకొచ్చిన అశాస్త్రీయంగా ఉన్న ఉత్తర్వులు వెంటనే రద్దు చేయాలనీ పిఆర్టియు నడికుడ మండల శాఖ అధ్యక్షుడు అచ్చ సుదర్శన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎందుకంటే బడిబాట తర్వాత నమోదు అయిన విద్యార్థుల సంఖ్య ఆధారంగా చేయాల్సిన ఉపాధ్యాయుల సర్దు బాటును బడి బాటకు ముందు ఎలా చేస్తారు. ఇప్పటికే ప్రాథమిక పాఠశాలలు ఒకరు లేదా ఇద్దరు ఉపాధ్యాయులతో నడుస్తున్నాయి అని, అరవై మంది విద్యార్థుల వరకు ఇద్దరే ఉపాధ్యాయులు పద్దెనిమిది సబ్జెక్టులు ఎలా బోధించడం సాధ్యమవుతుంది. ప్రైమరీలో సబ్జెక్టులు లేదనే భావన అధికారుల్లో ఉన్నదేమో ఒక్కసారి ఆలోచించాలి. అదే ఉన్నత పాఠశాలలో 60 మంది విద్యార్థులు లేకున్నా సబ్జెక్టు కు ఒక టీచర్ ను నియమిస్తారు. ఇక్కడే అర్థమవుతుంది ప్రాథమిక పాఠశాలల విద్యార్థుల పట్ల ఉన్న వివక్షత. ఒక ఇంటికి పునాది ఎంత ముఖ్యమో అదే విధంగా ఉన్నత విద్యకు కూడ ప్రాథమిక విద్య అంతే ముఖ్యమని ప్రభుత్వం తెలుసుకోవాలి. అప్పుడే ప్రాథమిక విద్య మెరుగై ఉన్నత విద్యలో సత్ఫలితాలను అందిస్తుంది. ఫౌండేషన్ లిట్రసి న్యూమరేన్సి కార్యక్రమం నిర్వహించడానికి, గుణాత్మకమైన విద్య అందించడానికి ప్రతి పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయుడు, తరగతికి గదికి ఒక ఉపాధ్యాయున్ని కేటాయించకుండా పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులను కూడా సర్దుబాటు పేరుతో ఏకపక్షంగా తీసేస్తే ఆ పాఠశాలలో ఎఫ్.ఎల్.ఎన్ కార్యక్రమం, గుణాత్మక విద్య అనేది ఎలా సాధ్యమవుతుంది. ఈ ప్రజా ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల, పేద పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఈ సర్దుబాటు ఉత్తర్వులు వెంటనే రద్దు చేయాలి. ఇప్పుడిప్పుడే విద్యార్థులను ప్రభుత్వ పాఠశాల వైపు నడిపిస్తున్న సమయంలో మీరు విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోనికి నెట్టే విధంగా తీసుకొచ్చిన ఈ ఉత్తర్వులను వేంటనే రద్దు చేయాలని పిఆర్టియు నడికూడ మండల శాఖ అధ్యక్షుడు అచ్చ సుదర్శన్ అన్నారు. మిగులు టీచర్లు ఉన్నట్లు జూన్ మాసంలోనే ఎలా తెలుస్తుంది. చాలా ప్రాంతాల్లో సర్కారు బడుల్లో విద్యార్థులు చేరేందుకు ముందుకొస్తున్నారు. మేం ఇంటింటికి తిరిగి పిల్లల నమోదును పెంచేందుకు ప్రయత్నింంటే, అధికారులేమో బడుల్లో టీచర్లు లేకుండా చేస్తున్నారు. పిల్లలు చేరిన తర్వాత బడుల్లో టీచర్లు లేక పోతే ఎలా జులై, ఆగస్టు మాసాల్లో చేయాల్సిన సర్దుబాటును జూన్ లోనే చేయడాన్ని మేం తీవ్రంగా వ్యతి రేకిస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ముందస్తు బడిబాట, రాష్ట్రవ్యాప్తంగా చాలా పాఠశాలల్లో స్వచ్ఛందంగా ఉపాధ్యాయులు ముందస్తుగా బడిబాట నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన గుణాత్మకమైన విద్య, ఆంగ్ల భాషలో బోధనతో ఉన్నత ప్రమాణాలతో విద్యను అందిస్తామని తల్లిదండ్రులకు భరోసానిచ్చి పాఠశాలలో విద్యార్థులను నమోదు చేయిస్తున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం ఇలా చేయడం అనేది ప్రాథమిక పాఠశాలల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనంగా పేర్కొంటూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ అసంబద్ధమైన సర్దుబాటు ఉత్తర్వులు వెనుకకు తీసుకోవాలని నడికుడ మండల శాఖ పక్షాన కోరుచున్నామని అన్నారు. బడిబాట ముగిసిన తర్వాత జులై మాసంలో సర్దుబాటు చేయాలన్నదే మా ప్రధాన డిమాండ్ అని అన్నారు.

## లెప్రసీ అలవెన్స్, హామీలకు జీవోలు ఇవ్వాలి.

జిల్లా గౌరవ అధ్యక్షులు గుంటి. వేణుగోపాల్ డిమాండ్.



కడప (**కదిలించే వార్త**) **జూన్ 03:** పెండింగ్ లో ఉన్న లెప్రసీ అలవెన్సులు తక్షణం చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వాటికి జీవోలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా సమితి పిలుపుమేరకు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మెడికల్ ఆఫీసర్లకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగినది . మంగళవారం స్థానిక మోచంపేట అర్బన్ హెల్త్ సెంటర్, డాక్టర్ కి బి శాంతమ్మ ఆధ్వర్యంలో, అక్కయ్యపల్లి సెంటర్ నందు నగర అధ్యక్షురాలు ఎఎల్. నరసమ్మ ఆధ్వర్యంలో, ఎన్జీవో కాలనీ లో కుమారి ఆధ్వర్యంలో నగరంలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వినతిపత్రం ఇచ్చి అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు గుంటి వేణుగోపాల్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న లెప్రసీ అలవెన్సులు ప్రభుత్వం విడుదల చేసినప్పటికీ వాటిని ఆశా కార్యకర్తలకు ఇవ్వకుండా తిరిగి ప్రభుత్వానికి వాపసు చేశామని అధికారులు తెలియజేయడం జరిగిందని తక్షణం వాటిని తెప్పించిఆశాలకు ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 62 సంవత్సరములకు రిటైర్మెంట్ వయసు పెంపు, గ్రాట్యుటీ లక్షల 50 వేల రూపాయలు, మెటర్నిటీ సెలవులు వాటికి మూడు నెలలు అయినా ఇంతవరకు జీవోలు జారీ చేయ లేదని జీవోలును జారీ చేయాలని డిమాండ్ చేశారు. జీవోలు జారీ అయ్యేంతవరకు ఆశా కార్యకర్తలను రిటైర్మెంట్ చేయకూడదని డిమాండ్ రిటైర్మెంట్ చేసిన ఎడల ప్రకటించిన తేదీ నుండి జీవో ఇచ్చిన తర్వాత వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో యూనియన్ నగర సుజాత, రాజేశ్వరి, వెంకటసుబ్బమ్మ, లక్ష్మీ సృజన, వెంకటలక్ష్మి, రాజమ్మ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల,

రెండవ రోజు యోగాంధ్ర కార్యక్రమం



కడప (**కదిలించే వార్త**) **జూన్ 03:** కడప పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల నందు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మొదటిరోజు విద్యార్థులతో అధ్యాపకుడు అమృతరాజు సూర్య నమస్కారాలు చేయించడం జరిగింది. అనంతరం ప్రిన్సిపల్ జి.జానేశ్వరి యోగ ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని విద్యార్థులను చైతన్యం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు హబీబుల్లా, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ రాజారావు,అధ్యాపకులు సుధాకర్ రెడ్డి, శ్రీరాములరెడ్డి, సుజాత, పద్మావతి, రోజమ్మ, చంద్రమౌళి, రామసుబ్బయ్య, యోగీశ్వరరెడ్డి, హరికృష్ణ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

## డాక్టర్ పెంచలయ్యను మర్యాదగాపూర్వకంగా కలిసిన గెజిటెడ్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ నాయకులు



కడప (**కదిలించే వార్త**) **జూన్ 03:** కడప నగరం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ నూతన సూపరిండెండెంట్ గా నియమితులైన డా. పెంచలయ్య ని మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శలువతో,బోకెతో సత్కరించిన నాన్ గెజిటెడ్, గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నగర అధ్యక్షుడు కంభం చిన్నయ్య, జిల్లా కార్యదర్శి రవికుమార్, సంయుక్త కార్యదర్శి వెంగళరావు, కార్యవర్గ సభ్యులు డా. రాఘవేంద్ర కుమార్రెడ్డి, ప్రభాకర్, సుహాసిని కుమారి,విజయ్ కుమార్,మధుసూదన్, రాము తదితర నాయకులు పాల్గొన్నారు

## బక్రీద్ కు గోమాత అక్రమ రవాణా

## గోవధ చేసే వారిని కఠినంగా శిక్షించాలి

(తడుక వినయ్ గౌడ్.)



నల్లబెల్లి (**కదిలించే వార్త**) **జూన్ 03:**నల్లబెల్లి మండలం పరిధిలో బక్రీద్ సందర్భంగా గోవధ, గో అక్రమ రవాణా చేసే వారిని గుర్తించి గోవధ జరగకుండా నివారించాలని బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ అన్నారు.మండల పరిధిలో గో మాత హత్యలు చేస్తే చట్టరీత్య తగు చర్యలు తీసుకోవాల్సిందిగా నల్లబెల్లి పోలీస్ స్టేషన్ ఇంచార్జ్ హెడ్ కానిస్టేబుల్ చంద్రయ్య బీజేపీ మండల పార్టీ తరుపున వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వినయ్ గౌడ్ మాట్లాడుతూ.నల్లబెల్లి మండల పరిధిలో ఉన్నటువంటి వివిధ గ్రామాల్లో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి గో అక్రమ రవాణాలను నివారించవలసిందిగా గోమాత హత్యలను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి ఈర్ల నాగరాజు,మండల కోశాధికారి మురికి మనోహర్,సీనియర్ నాయకులు వల్లే పార్వతలు,కొండ్లె రమేష్, కౌడగాని రాజేందర్,ఈర్ల నాగరాజు,యువమోర్చ నాయకులు తిమ్మాపురం శివ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్ కాఫీలు అందజేత

మాజీ పిఎసిఎస్ చైర్మన్ ఏడుకొండ రవీందర్ గౌడ్




ఆత్మకూర్/ (**కదిలించే వార్త**) **జూన్ 03:** పేద బడుగు బలహీన వర్గాలను గుర్తించి, అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లను అందజేయడమే లక్ష్యంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చొరవ తీసుకొని అందజేస్తున్నట్లు మాజీ పిఎసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ అన్నారు. మంగళవారం ఆత్మకూరు మండలం తిరుమలగిరి గ్రామంలో అర్హులైన వారికి ఇందిరమ్మ ప్రొసిడింగ్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ గౌడ్ మాట్లాడుతూ గ్రామములో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తామన్నారు. జిల్లాలోని పరకాల నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ముందుకు దూసుకుపోతున్నారన్నారు. గత ప్రభుత్వాలు ఇండ్లు ఇస్తానని నిరుపేదలను మోసం చేసిందన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలతో పాటు, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బూర రాజేందర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోరే బాలకృష్ణ, మాజీ ఉపసర్పంచ్ గడ్డి రమా కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శి అనూష, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మండల కమిటీని ప్రకటించిన బీజేపీ మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి



ఆత్మకూర్/ (**కదిలించే వార్త**) **జూన్ 03:** భారతీయ జనతా పార్టీ ఆత్మకూరు మండల కమిటీని జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి ఆదేశానుసారం మండల అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి బీజేపీ మండల కమిటీని ప్రకటించడం జరిగింది. ఉపాధ్యక్షులుగా .పూజారి రవీందర్ , బయ్య రమ ,మాజి ఏం పి టీ సి .పీసాల సాంబయ్య , మామిడిపల్లి శారద, ప్రధాన కార్యదర్శులుగా బయ్య పైడిరవ్వ, శివప్రసాద్ , కార్యదర్శులుగాజి వజ్ర రవికుమార్, బలవంతుల ప్రమీల , తిప్పని రాంబాబు , కోరుకొప్పుల నాగరాజు, కోశాధికారిగా జక్కుల మహేందర్ మరియు మండలంలోని వివిధ గ్రామాల నుండి 35 మందిని మండల కార్యవర్గ సభ్యులుగా నియమించడం జరిగింది. నూతనంగా మండల కమిటీలో నియమితులైన వారందరికీ మండల అధ్యక్షులు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా నియమితులైన వారందరు ఆత్మకూరు మండలంలో పార్టీని బూత్ స్థాయి నుండి పటిష్టం చేస్తూ ఆత్మకూరు మండలంలో భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తారని ఆశిస్తున్నానని అన్నారు.

## మలేరియా పట్ల జాగ్రత్తగా ఉండాలి



వేంపల్లె (**కదిలించే వార్త**) **జూన్ 03:** దోమ కాటు వలన మలేరియా వ్యాధి అనేది వస్తుందని కాబట్టి ప్రతి ఒక్కరూ దోమ కాటుకు గురికాకుండా ఉండేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వ వైద్యులు పృథ్వి కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం మలేరియా వారోత్సవాల సందర్భంగా మండలంలోని తలపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలేరియా ప్లాస్మోడియం అనే పరాన్నజీవి ద్వారా ఇన్ఫెక్ట్ అయిన ఆడదోమ కుట్టడం ద్వారా వస్తుంది అన్నారు. ఈ దోమ మంచినీటిలోనూ, నిల్వ ఉండే నీటిలోనూ పెరిగి మలేరియా వ్యాధిని వ్యాప్తి చేస్తుంది అన్నారు. మలేరియా నివారణ చేపట్టాలంటే తొట్లో కులాల వద్ద నీరు నిలువ లేకుండా చేసుకోవాలన్నారు. శరీరాన్ని పూర్తిగా కప్పి వుంచే దుస్తులు ధరించాలని కోరారు. ప్రతి శుక్రవారం డ్రైడేను ఏర్పాటు చేసుకోవాలన్నారు. దోమ తెరలు తప్పని సరిగా వాడాలని చెప్పారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ఇంటిలో పనికిరాని చెత్తను ఉంచరాదని చెప్పారు. ఈ కార్యక్రమములో వైద్యులు నిహారిక, శాంతి , సి హెచ్ ఓ వెంకట రత్నం, హెల్త్ ఏడ్యుకేటర్ షఫీ ఉన్నీస, ఎంపిహెచ్ ఈఓ ఫక్రుద్దిన్, సూపర్ వైజర్ వెంకటలక్ష్మీ, అరుణదేవి, అంకయ్య, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు పాల్గొన్నారు.

## ఎఫ్ఎసి ప్రిన్సిపాల్ గా ఎస్.నాగేంద్ర నియామకం



వేంపల్లె (**కదిలించే వార్త**) **జూన్ 03:** స్థానిక ప్రభుత్వ వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఎఫ్ఎసి ప్రిన్సిపాల్ గా నాగేంద్రను నియమిస్తూ హయ్యర్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ నారాయణ భరత్ గుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం నాగేంద్ర ఎఫ్ఎసి ప్రిన్సిపాల్ గా బాధ్యతలు స్వీకరించడం జరిగింది. దీంతో ఎఫ్ఎసి ప్రిన్సిపాల్ నాగేంద్రకు కళాశాల అధ్యాపకులు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ చెరసాల యోగాంజనేయులు, ఫిజికల్ డైరెక్టర్ తేజేంద్రలు సత్కరించి అభినందించారు. కళాశాల అభివృద్ధికి మరింత అభివృద్ధి చేయాలని కోరారు.

## వృద్ధులకు, వికలాంగులకు ఇంటి వద్దనే రేషన్ పంపిణీ

తహసిల్దార్ హరినాథ్ రెడ్డి



వేంపల్లి (**కదిలించే వార్త**) **జూన్ 03:** రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని వృద్ధులకు, వికలాంగులకు ఇంటి వద్దనే దేశంలో పంపిణీ చేస్తారని తహసిల్దార్ హరినాథ్ రెడ్డి చెప్పారు. మంగళవారం శ్రీరాం నగర్ లోని కాలేజ్ రోడ్ లో ఉన్న 8వ డీలర్ షాపు ద్వారా నడవలేని వృద్ధులకు ,వికలాంగులకు ఇంటి వద్దకే వెళ్లి డీలర్ ఏలిశమ్మ నుండి తహసిల్దార్ హరినాథ్ రెడ్డి రేషన్ బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులు ఉంటే అలాంటి వారందరికీ ప్రతినెల డీలర్ ఇంటి వద్దకే వెళ్లి బియ్యాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే నడవలేని వికలాంగులకు కూడా బియ్యం ఇంటి వద్దనే సరఫరా చేయడం జరుగుతుందన్నారు. రేషన్ బియ్యం కోసం కార్డుదారులు ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదన్నారు. ప్రతి నెల 15వ తేదీ వరకు రేషన్ బియ్యాన్ని డీలర్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఉదయము సాయంత్రం రెండు పూటలా డీలర్ షాపుల వద్ద బియ్యం కార్డుదారులకు పంపిణీ చేయడం జరుగుతుందని కాబట్టి కూలీలు పనులకు వెళ్లి వచ్చిన తర్వాత కూడా రేషన్ షాపుల వద్దకు వెళ్లి రేషన్ బియ్యాన్ని తీసుకోవచ్చు అన్నారు. తూకాలలో కూడా డీలర్లు మోసం చేయరాదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లోకేష్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## వెన్నుపోటు దినం'లి ర్యాలీనీ విజయవంతం చేయండి

వైయస్సార్సీపి శ్రేణులు కార్యకర్తలు తరలి రండి

జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి పిలుపు



పులివెందుల (**కదిలించే వార్త**) **జూన్ 03:** నేడు పులివెందులలో జరగబోయే 'వెన్నుపోటు దినం' ర్యాలీనీ విజయవంతం చేయాలనీ పార్లమెంట్ సభ్యులు అవినాష్ రెడ్డి పిలుపునిచ్చారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రపిలుపు మేరకు ఈనెల 4వ తేదీ అనగా ( బుధవారం)నిర్వహించనున్న వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని లిపార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి పిలుపునిస్తూ, కార్యక్రమం విజయవంతానికి సహకరించాలని ఎంపీ అవినాష్ రెడ్డి నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 2025 జూన్ 4 నాటికి ఏడాదిపూర్తవుతుందన్నారు. ఏడాది కాలంలో ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్కహామీలు (సూపర్-6 వంటి) అమలు చేయలేదన్నారు.. పైగా ఉన్న పథకాలు తీసేశారు... నేడు పులివెందులలో జరగబోయే ఈ కార్యక్రమంలో పులివెందుల వైఎస్సార్ సీపీ అనుబంధ విభాగాల అన్ని మండలాల అధ్యక్షులు , నాయకులు కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నామని తెలియజేశారు.

## 60 సంవత్సరాలు దాటిన వృద్ధులకు ఇంటి వద్దనే రేషన్ పంపిణీ

మాజీ పట్టణ అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి



పులివెందుల (**కదిలించే వార్త**) **జూన్ 03:** 60 సంవత్సరాలు దాటిన వృద్ధులకు వికలాంగులకు ఇంటి వద్దనే రేషన్ పంపిణీ చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అందులో భాగంగా మంగళవారం పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో నివాసముంటున్న ఎం నారాయణరెడ్డి నడవలేని స్థితిలో ఉండడంతో ఆర్డీవో చిన్నయ్య, ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాసిల్దార్ సుధీర్, టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లి వెంకటరామిరెడ్డి లు విఆర్వో భవ్యతో కలిసి నారాయణరెడ్డి ఇంటి వద్దకు వెళ్లి ఈపాస్ మిషన్లో వేలు వేయించి ఆయనకు రావలసిన నిత్యవసర సరుకులను ఇంటి వద్దనే అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చెప్పిన మాట ప్రకారం వృద్ధులకు, వికలాంగులకు ఇంటి వద్దనే రేషన్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చుకుంటూ వస్తుందన్నారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. ఇలా ఇచ్చిన హామీలను నెరవేర్చే ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమన్నారు.

## వెన్నుపోటు దినం ర్యాలీని విజయవంతం చేద్దాంలి

వైఎస్ఆర్సిపి యువజన విభాగం అధ్యక్షుడు రామ్ లక్ష్మణ్ రెడ్డి



పులివెందుల (**కదిలించే వార్త**) **జూన్ 03:** వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి నేతృత్వంలో జూన్ 4 వ తేదీ అనగా రేపు పులివెందులలో జరగబోయే వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్ఆర్సిపి పులివెందుల నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు రామ్ లక్ష్మణ్ రెడ్డి, విద్యార్థి విభాగం జిల్లా కోశాధికారి రాఘవేంద్ర రెడ్డి లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమీ ప్రభుత్వం సూపర్ సిక్స్ మరియు 133 హామీలతో ప్రజాగళం ఉమ్మడి మేనిఫెస్టో 2024 ఎన్నికల్లో చూపెట్టి అధికారం చేపట్టి ఏడాది కావస్తున్న ఏ ఒక్క హామీ నెరవేర్చకపోగా ప్రజలను మభ్యపెట్టి మోసం చేస్తున్న వైనాన్నీ ఎండకడుతూ రేపు పులివెందులలో జరుగు వెన్నుపోటు దినం కార్యక్రమంలో నియోజకవర్గ యువత నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని వైఎస్ఆర్సిపి యువజన విభాగం నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యువజన కార్యకర్తలు తేజ,రాకేష్ మళ్ళీ,జగన్,హరి,పవన్,గణేష్, దాదావల్లీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరి జీవన విధానంలో యోగాసనాలు

ఎంపీడీవో కృష్ణమూర్తి




సింహాద్రిపురం(**కదిలించే వార్త**) **జూన్ 03:** సింహాద్రిపురం మండల పరిధిలోని నిడివెల్ల గ్రామంలో ఉపాధి శ్రామికులతో ఎంపీడీవో కృష్ణమూర్తి యోగ కార్యక్రమాలను చేపట్టారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు యోగాపై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రతి ఒక్కరి జీవన విధానంలో యోగాసనాలు ఒక భాగం కావాలని, ఆరోగ్యంగా జీవించేందుకు యోగాసనాలను ఆచరించాలని సూచనలు సలహాలు అందిస్తూ యోగా కార్యక్రమాలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉపాధి శ్రామికులు ఎంపీడీవో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ ప్రముఖులు మరియు వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో ఘనంగా హరీష్ రావు జన్మదిన వేడుకలు




వరంగల్ **(కదిలించే వార్త) జూన్ 03:** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తిలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంపీ రవిచంద్ర తల్లిదండ్రులు వద్దిరాజు నారాయణ-వెంకటనర్సమ్మల స్మృతివనంలో మంగళవారం మాజీ మంత్రి హరీష్ రావు జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, పార్టీ శ్రేణులు "హ్యాపీ బర్త్ డే టీహెచ్ఆర్" కేక్ కట్ చేసి ఈ వేడుకలు జరిపారు. ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు, బీఆర్ఎస్ నాయకులు, ఐపీఎస్ మాజీ అధికారి డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎంపీ మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ తదితర ప్రముఖులతో కలిసి కేక్ కట్ చేసి "హ్యాపీ బర్త్ డే హ్యాపీ బర్త్ డే హరీషన్న హ్యాపీ బర్త్ డే జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్ వర్ధిల్లాలి వర్ధిల్లాలి కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు.

## అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం..

### అభివృద్ధి సంక్షేమం ఎక్కడ...

### 22వ వార్డు వైకాపా కౌన్సిలర్ లక్ష్మీ భార్గవి



పులివెందుల **(కదిలించే వార్త) జూన్ 03:** జూన్ 4న వెన్నుపోటు దినం విజయవంతం చేద్దాంఅని,అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం ఎక్కడ ఉందని మహిళ కౌన్సిలర్ లక్ష్మీ భార్గవి పేర్కొన్నారు. వైయస్సార్సీపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కడప జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి నేతృత్వంలో జూన్ 4వ తారీఖున నిర్వహించనున్న వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైసిపి నాయకులు, కార్యకర్తలు కు పులివెందుల మహిళా కౌన్సిలర్ లక్ష్మీ భార్గవి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ మరియు 133 హామీలతో "ప్రజాగళం" ఉమ్మడి మేనిఫెస్టో 2024 ఎన్నికల్లో చూపెట్టి అధికారం చేపట్టి ఏడాది కావస్తున్న ఏ ఒక్క హామీ నెరవేర్చకపోగా ప్రజలను మభ్యపెట్టి మోసం చేస్తున్న వైనాన్ని ఎండ కడుతూ జూన్ 4న పులివెందులలో జరుగు వెన్నుపోటు దినం కార్యక్రమంలో ప్రతి మహిళా కౌన్సిలర్లు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## యోగ ఆసనాలు మనిషికి దోహదపడతాయి



పులివెందుల**(కదిలించే వార్త) జూన్ 03:** యోగ ఆసనాల ద్వారా మనుషుల ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయని యోగ గురువు వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు ఈ కార్యక్రమాల్లో భాగంగా మంమంగళవార 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం లో భాగంగా పులివెందుల మున్సిపల్ కమిషనర్ డి రాముడు ఆదేశానుసారం మున్సిపల్ కార్యాలయం భూ నందు ఏర్పాటు చేసిన ఉచిత యోగా శిక్షణా కార్యక్రమం లో యోగా గురువు వెంకట రామిరెడ్డి యోగా శిక్షణా కార్యక్రమానికి హాజరైన వారికి మనిషి ప్రశాంత జీవనానికి యోగా అవసరం అని తెలియజేసి పలు యోగా ఆసనాలు వేయించడమైనది. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది యోగ గురువులు తదితరులు పాల్గొన్నారు

## బిజెపి పట్టణ కార్యదర్శిగా పాలకుర్తి తిరుపతి



పరకాల**(కదిలించే వార్త) జూన్ 03:** బిజెపి పార్టీ పరకాల పట్టణ కార్యదర్శిగా పాలకుర్తి తిరుపతి నియమించబడ్డారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షుడు రావు పద్మ, జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ పగడాల కాళీ ప్రసాదరావు, రాష్ట్ర నాయకులు పెసర్ విజయచంద్ర రెడ్డి, సంతోష్ కుమార్, కాచం గురు ప్రసాద్, గుజ్జ సత్యనారాయణలకు కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు అంకిత భావంతో పనిచేసే పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## దామెర చెరువు మత్తడి కాలువను శుభ్రపరచాలి

### మాజీ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి



పరకాల **(కదిలించే వార్త) జూన్ 03:** హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలోని దామెర చెరువుకు చెందిన మత్తడి కాలువను శుభ్రం చేసి వర్షాకాలంలో రాబోయే వరదల నుంచి శ్రీనివాస కాలనీ, మమత నగర్ వాసులను రక్షించాలని కోరుతూ పరకాల మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లుకి 9వ వార్డు మాజీ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి ఆ కాలనీ వాసులతో కలిసి వినతిపత్రం అందించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పూర్ణాచారి మాట్లాడుతూ వర్షాకాలం వచ్చిన ప్రతిసారి ముత్తడి కాలువ తీవ్రతతో శ్రీనివాస కాలనీ, మమతా నగర్ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందన్నారు. ఇళ్లల్లోకి నీళ్లు చేరి, పల్లపు ప్రాంతాల్లో నీటి నిలువలు పేరుకొని తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నట్లు పూర్ణ చారి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కరించాలని గత ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి దృష్టికి అనేకసార్లు తీసుకుపోవడం జరిగిందన్నారు. దాంతో స్పందించిన చల్లధర్మారెడ్డి మత్తడి కాలువ నిర్మాణానికి 13 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఆ పనులు అసంపూర్తిగా మిగిలిపోయి మత్తడి సమస్య యధావిధిగా మారిందన్నారు. మత్తడి పనులు పూర్తి కాకపోవడంతో మత్తడి కాలువలో చెత్తాచెదారం పేరుకుపోయిందన్నారు. దీంతో రానున్న వర్షాకాలంలో మత్తడి నీరు ఇళ్లల్లో చేరి, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అసంపూర్తిగా మిగిలిపోయిన మత్తడి పనులను పూర్తి చేయాలన్నారు, తక్షణమే కాలువలు శుభ్రపరిచి చెత్తాచెదారం తొలగించాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే కాలనీవాసులు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి రమేష్, కే రాజు, ఏం సంపత్, ఏం ప్రతాపరెడ్డి, చిరంజీవి, పవన్ తదితరులు పాల్గొన్నారు.



## ఏపీ రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ సుబ్బరాయుడిని కలిసిన సత్య వేడు జనసేన నాయకులు



వరదయ్యపాలెం **(కదిలించే వార్త) జూన్ 03:** తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం జనసేన నాయకులు ఈరోజు విజయవాడ లేపాక్షి భవనం నందు ఆంధ్రప్రదేశ్ కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బరాయుడు గారిని మర్యాదపూర్వకంగా కలిసిన సత్యవేడు నియోజకవర్గం జనసేన నాయకులు,అనంతరం జనసేన నాయకులు పసుపులేటి విజయ్ కుమార్ మాట్లాడుతూ కాపు కార్పొరేషన్ చైర్మన్ సుబ్బరాయుడు గారిని కలవడం చాలా సంతోషకరం అలాగే సత్యవేడు నియోజకవర్గం లో కాపు ఎదుర్కొన్నటువంటి సమస్యలు పరిషితుల్ని మరియు బీసీ కార్పొరేషన్ లోన్ విషయంలో కాపులకు న్యాయం చేయాలి ప్రతి ఒక్కరిని ఆర్థికంగా ఎదిగే విధంగా సహకరించాలి మరియు వారి సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించకుండా కాపులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే విధంగా ముందుకు వెళ్లాలని ఆయన తెలియజేయడం జరిగింది,అనంతరం కాపు కార్పొరేషన్ చైర్మన్ సుబ్బరాయుడు గారు నాకు ఇచ్చిన ఈ బాధ్యతను నా స్వార్థం కోసం కాకుండా రాష్ట్రంలో ఉన్న కాపులకు న్యాయం చేసే దశగా ముందుకు వెళ్తానని ఆయన హామీ ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమంలో,బాలమురళీకృష్ణ, పసుపులేటి విజయ్ కుమార్,లోకేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ రవిచంద్ర స్వగ్రామం ఇనుగుర్తిలో రాజ్యాంగ నిర్మాత,భారతరత్న అంబేద్కర్ కాంస్య విగ్రహావిష్కరణ

### గ్రామస్తుల కల నెరవేర్చి, సొంతంగా విగ్రహం ఏర్పాటు చేసిన వద్దిరాజు రవిచంద్ర.





వరంగల్ **(కదిలించే వార్త) జూన్ 03:** నాయకులు రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధి,ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనివ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. ఎన్నికల వరకు మాత్రమే రాజకీయాలను పరిమితం చేసి,ఆ తర్వాత సమయానంతా గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి, అన్ని వర్గాల సంక్షేమానికి కేటాయిస్తూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు.ఎంపీ రవిచంద్ర స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలో మంగళవారం రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ జరిగింది. ఇనుగుర్తి,దాని పరిసర గ్రామాలకు చెందిన వేలాదిమంది హర్షధ్వానాలు, జైభీమ్ నినాదాల మధ్య ఎంపీ రవిచంద్ర తన పెద్దన్న వద్దిరాజు కిషన్, ప్రభుత్వ ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి, లోకసభ సభ్యులు బలరాం నాయక్, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు, ఎమ్మెల్యేలు మురళీనాయక్, డాక్టర్ రాంచంద్రనాయక్, బీఆర్ఎస్ నాయకులు, ఐపీఎస్ మాజీ అధికారి డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్, మాజీ ఎంపీ మాలోతు కవిత,మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ తదితర ప్రముఖులతో కలిసి అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఆ తర్వాత జరిగిన సభకు హాజరైన అతిథులపై గ్రామస్తులు, బాలబాలికలు పూలు జల్లుతూ ఘన స్వాగతం పలికారు.అతిథులకు ఎంపీ రవిచంద్ర తమ్ముడు వెంకటేశ్వర్లు పుష్పగుచ్ఛాలిచ్చి స్వాగతించారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, మహనీయులు అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన వారు మాత్రమే కాదని, దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన ఆయన అందరివారని స్పష్టం చేశారు.అంబేద్కర్ లేని రాజ్యాంగాన్ని మనం ఊహించలేమని, ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనారిటీలతో పాటు అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని,అభ్యున్నతిని ఆకాంక్షించిన గొప్ప సామాజిక విప్లవకారులని కొనియాడారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందని, ఎస్సీ,ఎస్టీలకు రాజకీయ,విద్యా,ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్స్ అమలవుతున్నాయని ఎంపీ రవిచంద్ర వివరించారు.దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించి కోట్లాది మంది జీవితాలలో వెలుగులు ప్రసరింపజేసిన ఆ మహనీయుని విగ్రహాన్ని మనమిప్పుడు ఆవిష్కరించుకోవడం ఆనందదాయకం అన్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తనను రెండు మార్లు పెద్దల సభ రాజ్యసభకు పంపారని,ఆయన్ను ఒప్పించి ఇనుగుర్తికి మండల కేంద్రాన్ని తీసుకొచ్చానని ఎంపీ రవిచంద్ర చెప్పారు. ఇంతకుముందు ఇది కేసముద్రం మండలంలో ఉండేదని, ఇప్పుడు ఈ రెండింటిని అభివృద్ధి చేసుకోవలసిన బాధ్యత తనతో పాటు ఈ వేదికపై ఆసీనులైన నాయకులందరిపై ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ప్రభుత్వానికి ముఖ్య సలహాదారుగా ఉన్న వేం నరేందర్ రెడ్డి మహబూబాబాద్ జిల్లా అభివృద్ధికి విశేష కృషి సల్పుతున్నారని,కొత్తగా ఏర్పాటైన ఇనుగుర్తిపై కూడా ప్రత్యేక దృష్టి సారించాల్సిందిగా కోరుతున్నానన్నారు. మాజీ ప్రధాని పీ.వీ.నర్సింహారావు బాల్యంలో ఇనుగుర్తిలోనే చదువుకున్నారని, 1921లో మొట్టమొదటి తెలుగు పత్రిక కూడా ఇక్కడ నుంచే వచ్చిందని,ఈ గ్రామం వాలీబాల్ ఆటకు పేరుగాంచిన విషయం అందరికి తెలిసిందేనని ఎంపీ వద్దిరాజు పేర్కొన్నారు.ఇంతటి చరిత్ర ఉన్న, ప్రాధాన్యత కలిగిన ఇనుగుర్తిని రాజకీయాలకు అతీతంగా మరింత అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగుదామన్నారు. పెట్రోలియం,సహజ వాయువు పార్లమెంటరీ స్థాయి సంఘం సభ్యుడిగా వివిధ చమురు సంస్థల నుంచి నిధులు తీసుకువచ్చి ఇనుగుర్తి ప్రాథమిక,ఉన్నత పాఠశాల శాలలకు అధునాతన భవనాలను నిర్మించే ప్రయత్నాలు చేస్తుంటే జిల్లా కలెక్టర్ సహకరించడం లేదని ఎంపీ రవిచంద్ర ఆవేదన వ్యక్తంచేశారు.ఇందుకు సంపూర్ణ సహకారం అందించాలంటూ కలెక్టర్ కు తగు ఆదేశాలివ్వాల్సిందిగా నరేందర్ రెడ్డిని ఎంపీ రవిచంద్ర కోరారు. అదేవిధంగా తహశీల్దార్,ఎంపీడీవో, పోలీస్ స్టేషన్, ఇండోర్ స్టేడియం నిర్మాణాలకు, జూనియర్,డిగ్రీ కళాశాలల ఏర్పాటుకు చేయూత నివ్వాల్సిందిగా నరేందర్ రెడ్డికి ఎంపీ వద్దిరాజు విజ్ఞప్తి చేశారు. ఇనుగుర్తిలో వ్యవసాయ కళాశాల ఏర్పాటుకు తాను ప్రయత్నం చేశానని, ఇందుకోసం అవసరమైన ఐదెకరాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నానని ఎంపీ రవిచంద్ర పునరుద్ఘాటించారు.ఈ చుట్టుప్రక్కల గ్రామాలలో అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటుకు తప్పకుండా సహకరిస్తానని ఎంపీ వద్దిరాజు హామీనిచ్చారు.ఈ సందర్భంగా అతిథులను ఎంపీ రవిచంద్ర శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ కమిటీ ఛైర్మన్ గంటా సంజీవరెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్ మర్రి రంగారావు,మాల మహానాడు అధ్యక్షుడు లింగాల రవికుమార్, ఇనుగుర్తి మాజీ సర్పంచ్ రాంమూర్తి,పిల్లి సుధాకర్, సావిత్రమ్మ , సునీత,నాగరాజు,ఎల్లయ్య,వెంకన్న, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.ఇనుగుర్తిలో అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటుకు ఎంపీ వద్దిరాజు తన సోదరులు కిషన్, దేవేందర్, వెంకటేశ్వర్లతో కలిసి చేయూతనందించారు.

## సుపరిపాలన ఏడాది పోస్టర్ ను ఆవిష్కరించిన జనసేన నేత డా దాసరి రవిశంకర్




వేంపల్లి **(కదిలించే వార్త) జూన్ 03:** ఉమ్మడి కడప జిల్లా, పులివెందుల నియోజకవర్గం, వేంపల్లి పట్టణం జనసేన పార్టీ కార్యాలయము లోకూటమి పాలన మొదలై ఏడాది అయిన సందర్భంగా జనసేన పార్టీ అధ్యక్షులు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ నెల 4వ తేదిన "సుపరిపాలన మొదలై ఏడాది" అనే కార్యక్రమం చేపట్టాలని జనసే న శ్రేణులను ఆదేశించారు ఈ సంద ర్భంగా కార్యక్రమానికి సంబంధించి న పులివెందుల నియో జకవర్గ పోస్టర్ ను ఆ నియోజకవర్గ సీనియ ర్ నేత డా దాసరి రవిశంకర్ మంగ ళవారం ఆవిష్కరించారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడు తూరా ష్ట్రానికి దక్కిన మహర్దశకు ప్రతీక గా జనసేనాని ఆదేశాల మేర కు తన ఆద్వర్యంలో ఈ నెల 4 వ తేదీన ఉదయం రంగవల్లులతో మన ముంగిళ్లను అలంకరించి, సాయంత్రం దీపాలను వెలిగించి సంక్రాంతి - దీపావళి కలబోసిన వేడుక చేసుకుందామని ఆయన అన్నారు.ఆరాచక పాలన అంతమై ఏడాది పూర్తయిందని, గత పాలన వల్ల గాడి తప్పిన రాష్ట్రానికి విముక్తి లభించిందని చెప్పారు.రాజధాని లేని సమస్య ఒక కొలిక్కి వచ్చిం దని తెలిపారు. రాష్ట్రానికి రెండు కళ్ళ లాంటి అమరావతి, పోలవరం అభివృద్ధికి చర్యలు సుగమమ య్యానని చెప్పారు ఈ కార్యక్ర మంలో లక్ష్మణ రెడ్డి, రమణయ్య, చెన్న క్రిష్ణా రెడ్డి నారాయణ, గంగ రాజు, రామాంజనేయులు, లక్ష్మ య్య తదితరులు పాల్గొన్నారు

## వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా మండల ఉపాధ్యక్షుడిగా ఎర్రిస్వామి



కూడేరు**(కదిలించే వార్త) జూన్ 03:**వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా విభాగం కూడేరు మండల ఉపాధ్యక్షులుగా ఎంఎం హళ్లికి చెందిన ఎర్రిస్వామి నియమితులయ్యారు. ఈ విషయాన్ని ఆయన మంగళవారం విలేకరులకు తెలిపారు. పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డికి, ఉరవకొండ నియోజకవర్గం సమన్వయకర్త వై. విశ్వేశ్వర్ రెడ్డికీ, యువజన విభాగం రాష్ట్ర జోనల్ అధ్యక్షుడు వై.ప్రణయ్ రెడ్డికి ఎర్రి స్వామి కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను తూచా తప్పకుండా నిర్వర్తిస్తానన్నారు.

## కసాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు గుంతకల్ రూరల్ సి.ఐ కౌన్సిలింగ్






కసాపురం,**(కదిలించే వార్త) జూన్ 03:** జిల్లా ఎస్పీ శ్రీ పి జగదీష్ ఆదేశాల మేరకు గుంతకల్ రూరల్ సి.ఐ ప్రవీణ్ కుమార్ ఈరోజు కసాపురం పోలీస్ స్టేషన్లో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఎలాంటి గొడవలు, అల్లర్లకు జోలికి వెళ్లకుండా ప్రశాంతంగా జీవించాలని సూచించారు. ఏవైనా నేరాలకు పాల్పడితే వెంటనే పోలీసులకు తెలిసిపోతుందని ...ఆ సందర్భంగా తప్పు చేసినట్టు, నేరానికి ఒడి కట్టినట్లు బోధపడితే చట్టపరంగా కఠినంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. నేర ప్రవృత్తికి స్వస్తి పలికి సత్ప్రవర్తనతో జీవించాలని సూచించారు. గుంతకల్ రూరల్ సీఐ తో పాటు కసాపురం ఎస్ఐ వెంకటస్వామి పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న రంజన్ కు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పరామర్శ



సత్యవేడు**(కదిలించే వార్త) జూన్ 03:** నారాయణవనం మండలం లోని తుంబూరు గ్రామానికి చెందన రంజన్ అనారోగ్యంతో బాధపడుతూ తిరుపతి లోని రమాదేవి ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నారు.సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మంగళవారం సాయంత్రం తిరుపతి లోని రమాదేవి ఆసుపత్రికి చేరుకొని రంజన్ ను పరామర్శించారు.అనంతరం ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి కు మెరుగైన చికిత్స అందించాలని కోరారు.

## మండల ప్రధాన కార్యదర్శిగా చెన్నకేశవ



కూడేరు **(కదిలించే వార్త) జూన్ 03:** వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా విభాగం లికూడేరు మండల ప్రధాన కార్యదర్శి గా ఎంఎం హళ్లికి చెందిన చెన్నకేశవ నియమితులయ్యారు. ఈ విషయాన్ని మంగళవారం ఆయన విలేకరులకు వెల్లడించారు .తనపై నమ్మకం ఉంచి తనను ఎంపిక చేసినందుకు సంతోషంగా ఉందన్నారు. పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డికి, ఉరవకొండ నియోజకవర్గ సమన్వయకర్త వై విశ్వేశ్వర్ రెడ్డికి , యువజన విభాగం రాష్ట్ర జొన్నలు అధ్యక్షుడు వై.ప్రణయ్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపాడు. పార్టీ నేతలతో కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

## సిఐటియు నగర నూతన కమిటీ ఎన్నిక.

### అధ్యక్షులుగా- వై.వెంకటనారాయణ. ప్రధాన కార్యదర్శి..ముత్తుజా

### కోశాధికారిగా ఎన్టీఆర్ శ్రీనివాసులు. 30 మందితో కమిటీ ఎన్నిక




అనంతపురం అర్బన్,**(కదిలించే వార్త) జూన్ 03:** సిఐటియు నగర 11వ మహాసభలు నేడు గణేనాయక్ భవన్ నందు జరిగాయి. ఈ మహాసభలలో ఇప్పటివరకు నగరంలో సిఐటియు రెండు కమిటీలుగా, ఈ మూడు సంవత్సరాల కాలంలో కార్మికుల కోసం చేసిన ఉద్యమాలను. సమీక్షించుకొని భవిష్యత్తులో చేయవలసిన పోరాటాలను తీర్మానాలు చేసుకోవడం జరిగింది. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరైన సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్ర కుమార్, సిఐటియు నాయకులు వీ.రామిరెడ్డి వారిరువురూ మాట్లాడుతూ. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానాలతో కార్మిక వర్గంపై దాడి తీవ్రమైందని,పని గంటలు పెంచుతూ పని




భారాన్ని మోపుతున్నారని,హక్కులను కాలరాస్తున్నారని, ఉన్న చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో లేబర్ కోడ్స్ తీసుకువస్తున్నారని, కార్మికుల సంక్షేమాన్ని గాలికి వదిలేసి దేశంలో అంబానీ,ఆధాని, జపం చేస్తున్నారని. వీటిని ప్రతిఘటించేందుకు జూలై 9 యావత్ కార్మిక వర్గమంతా కూడా పెద్ద ఎత్తున సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు నూతన నగర అధ్యక్ష, కార్యదర్శులు, వై.వెంకటనారాయణ, యస్.ముత్తుజా మాట్లాడుతూ, నగరంలో విస్తారంగా ఉన్న కార్మికులందరినీ ఐక్యంచేసి, వారికి విరివిరిగా సంఘాలు ఏర్పాటు చేసి వారి హక్కుల కోసం రానున్న రోజుల్లో సిఐటియు అవిశ్రాంతంగా పోరాడుతుందని తెలిపారు. నూతన ఆఫీసు బేరర్లుగా, రామిరెడ్డి,గోపాల్, తిరుమలేశు, ఎర్రి స్వామి, నాగరాజు, లక్ష్మినరసమ్మ, వరలక్ష్మి లక్ష్మీనారాయణ,లతీఫ్,ఆజాం, ఆదినారాయణ,కిష్టా,చంద్ర, కమిటీ సభ్యులుగా, సులేమాన్, అక్బర్,శివారెడ్డి, ఆదినారాయణ, సురేంద్ర, కుమార్, ప్రసాద్, రాజు, నరసింహులు, రామాంజనేయులు,స్వాతి తదితరులు ఎన్నికయ్యారు. నమస్కారములతో ఎస్.ముత్తుజ సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి.

## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ హన్మకొండ జిల్లా అధ్యక్షునిగా బొచ్చు చందర్




హనుమకొండ **(కదిలించే వార్త) జూన్ 03:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ హన్మకొండ జిల్లా అధ్యక్షునిగా పరకాలకు చెందిన బొచ్చు చందర్ ను నియమించినట్లు తెలిపారు. మంగళవారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి కి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కి, టిపిసిసి ఉపాధ్యక్షుడు దొమ్మాటి సాంబయ్య కి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డికి, రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి సుంకరి శ్రీనివాస్ రెడ్డి కి, కాంగ్రెస్ సేవాదళ్ సీనియర్ నాయకులు దాడబోయిన మీరస్వామి కి బొచ్చు చందర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో పాలకుర్తి శ్రీనివాస్, నిట్టె బాలరాజు, చిన్నాల గోనాద్ పాల్గొన్నారు.

# వెన్నుపోటు..గొడ్డలివేటు పేటెంట్ జగన్ రెడ్డి దే

కుంభకోణాల నుంచి ప్రజా దృష్టి మళ్లించడానికే ధర్నాల డ్రామా ఆడుతున్న జగన్ ముఠా

వైసీపీపై ఆగ్రహం వ్యక్తం చేసిన మాజీ గ్రంథాలయ చైర్మన్ గౌస్ మొద్దిన్

తొలి ఏడాదిలో 10శాతం హామీలను కూడా అమలు చేయని జగన్ ప్రభుత్వం

ఏ ప్రభుత్వం చేయని విధంగా తొలి ఏడాదిలోనే 70% హామీలు అమలు చేసిన కూటమి ప్రభుత్వం

ఐదేళ్లల్లో 85శాతం హామీలకు ఎగనామంపెట్టిన జగన్ సర్కార్



అనంతపురం అర్బన్, **(కదిలించే వార్త) జున్ 03:** వెన్నుపోటు, గొడ్డలి పోటుల పేటెంట్ జగన్ రెడ్డి, ఆ పార్టీ నాయకులకే దక్కుతుందని అనంతపురం జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ జిరాయితీ గౌస్ మొద్దిన్ తెలిపారు. వెన్నుపోటు దినమంటూ జగన్ కొత్త నాటకానికి తెరలేపారని గౌస్ మొద్దిన్ మండిపడ్డారు. నేడు గౌస్ మొద్దిన్ తన కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించారు. మాట్లాడుతూ వెన్నుపోటు దినోత్సవం పేరుతో జూన్ 4వ తేదీన వైసీపీ నాయకులు చేస్తున్న కార్యక్రమాలపై ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా గౌస్ మొద్దిన్ మాట్లాడుతూ ఐదేళ్లు ప్రజలకు చేసిన మోసానికి జగన్ ప్రాయశ్చిత్తం చేసుకోవాలని సూచించారు. సరిగ్గా ఏడాది క్రితం రాష్ట్రంలో రాక్షసపాలనకు ఎండ్ కార్డ్ పడిందని గౌస్ మొద్దిన్ వ్యాఖ్యానించారు. ప్రజలను వేధించి, వేయించుకు తిన్న నేతలకు ఓటర్లు బుద్ధి చెప్పారన్నారు. వెన్నుపోటు దినం అంటూ రాజకీయాలు చేయటం సరికాదన్నారు. ప్రజలు చారిత్రక తీర్పు ఇచ్చిన జూన్ 4 తేదీని వైఎస్సార్సీపీ నేతలు పశ్చాతాప దినంగా జరుపుకోవాలని హితవు పలికారు. అల్లరి మూకలతో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక 70 శాతం హామీల అమలు చేసిందన్నారు. అదే జగన్ తన ఐదేళ్ల పాలనలో 85 శాతం హామీలు ప్రజలకు ఎగనామం పెట్టిందన్నారు. వైసిపి కుంభకోణాల దృష్టి మలించడానికి జగన్ ముఠా కొత్త గ్రామాలకు తెరలేపిందని గౌస్ మొద్దిన్ తెలిపారు.

## హిందీ సేవాసదన్ యాప్న నందు ఈనెల 5వ తేదీన డిఎస్సీ హిందీ రాష్ట్రవ్యాప్తంగా ఒకే సమయంలో ఉచిత ఆన్లైన్ పరీక్ష

హిందీ సేవాసదన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి

ఎస్.గైబువల్లి.



అనంతపురం అర్బన్, **(కదిలించే వార్త) జున్ 03:** హిందీ సేవాసదన్ ఆధ్వర్యంలో ఈనెల 5వ తేదీన గురువారం మధ్యాహ్నం 2.30 గంటల నుండి 5.00 గంటల వరకు రాష్ట్రవ్యాప్తంగా ఒకే సమయంలో హిందీసేవాసదన్ యాప్ నందు డిఎస్సీ హిందీ ఉచిత మోడల్ టెస్టు నిర్వహించడం జరుగుచున్నదని హిందీ సేవాసదన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి ఎస్. గైబువల్లి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్.గైబువల్లి మాట్లాడుచూ హిందీ సేవాసదన్ ఆధ్వర్యంలో ప్రభుత్వం డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన వెంటనే ఇదివరకే ఒక డిఎస్సీ హిందీ రాష్ట్రస్థాయి ఉచిత మోడల్ టెస్టు నిర్వహించడం జరిగినది. దానికి విశేష స్పందన రావడం జరిగినది. రాష్ట్రవ్యాప్తంగా డిఎస్సీకి సన్నద్ధమవుచున్న హిందీ అభ్యర్థులు కోరిక, విన్నపం మేరకు రెండవ మోడల్ టెస్ట్ నిర్వహించడం జరుగుచున్నదని కావున రాష్ట్రవ్యాప్తంగా స్కూల్ అసిస్టెంట్ హిందీ, టి.జి.టి. హిందీ, పి.జి.టి. హిందీ పరీక్షకు హాజరవుచున్న అభ్యర్థులందరూ ఉచిత ఆన్లైన్ పరీక్షను సద్వినియోగం చేసుకోవాలని దీనివలన ఆన్లైన్లో పరీక్ష వ్రాసే విధానం, సమయపాలనతో పాటు సిలబస్ ప్రకారం ప్రశ్నలు సరిళని తెలుస్తుందని కావున హిందీ సేవాసదన్ యాప్ ను ప్లేస్టోర్ ద్వారా డౌన్లోడ్ చేసుకొని పరీక్షకు హాజరు కావాలని తెలిపారు. మరిన్ని వివరములకు 9581386150, 9553677119, 9848783787 నంబర్లకు కాల్ చేయగలరని తెలిపారు.

## నాణ్యత కల్గిన విత్తనం మాత్రమే రైతులకు అందాలి

ఎక్కడ నాణ్యతాలోపం ఉన్నా స్టాక్ వెనక్కు పంపండి

వ్యవసాయశాఖ అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం

చెన్నేకొత్తపల్లిలో వేరుసెనగ స్టాక్ గోదాం పరిశీలన

నాణ్యతలేని విత్తనాన్ని వెనక్కు పంపాలని ఆదేశాలు



రాప్తాడు నియోజకవర్గం, **(కదిలించే వార్త) జున్ 03:** నాణ్యత కల్గిన వేరుసెనగ విత్తనం రైతులకు అందాలని వ్యవసాయశాఖ అధికారులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. చెన్నేకొత్తపల్లిలో వేరుసెనగ నిల్వలు ఉంచిన గోదాంని ఆమె పరిశీలించారు. స్థానిక వ్యవసాయశాఖ అధికారులు, రైతులు, టీడీపీ నేతలతో కలిసి గోదాంని పరిశీలించారు. కొన్ని బస్తాలను తెరచి విత్తనం నాణ్యతను పరిశీలించారు. 1910క్వింటాళ్లు విత్తనం వేరుసెనగ రావాల్సి ఉండగా ఇప్పటి వరకు 500క్వింటాళ్లు వేరుసెనగ గోదాంకి చేరిందని అధికారులు వివరించారు. అయితే ఒక బస్తాలో ఐదారు రకాల విత్తనం కలిసిందని ఓ రైతు ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకురాగా.. వెంటనే ఆ బస్తాను కింద పోయించారు. ఒక్కో రకం విత్తనంని వేరుగా చేసి.. వాటిని జిల్లా కలెక్టర్ కు పంపుతున్నట్టు తెలిపారు. ఇలాంటి విత్తనం వచ్చిన 907అనే లాట్ ను పూర్తిగా వెనక్కు పంపాలని అధికారులను ఆదేశించారు. విత్తనం వచ్చినప్పుడే నాణ్యత పరిశీలించాలని.. ఇలా పరిశీలించకుండా తీసుకోవడం వలన.. అంతిమంగా రైతులు ఇబ్బంది పడుతారన్నారు. నాణ్యత లేకుంటే రైతులెవరు విత్తనం తీసుకోవద్దన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ మన ప్రాంతంలో వేరుసెనగ చాలా కీలకమైన పంట అని.. విత్తనం నాణ్యతగా ఉంటేనే దిగుబడులు వస్తాయన్నారు. అందుకే ప్రభుత్వం కూడా ఎప్పటికప్పుడు ఏజెన్సీలతో మాట్లాడి నాణ్యత విషయంలో రాజీలేకుండా చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. విత్తనం కోసం రైతులు రైతు సేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. 30కేజీల బస్తా పూర్తి ధర రూ.2790 కాగా 40 శాతం సబ్సిడీ పోనూ రైతు వాటాగా రూ.1674 చెల్లించాల్సి ఉంటుందన్నారు. మూడు బస్తాలకు రైతులు రూ.5022 చెల్లించాలన్నారు. అర ఎకరం వరకు 30 కేజీల వేరుశనగ బస్తా ఇస్తారని, అర ఎకరం నుంచి ఎకరం వరకూ 2 బ్యాగులు, ఒక ఎకరం నుంచి ఆ పైన భూమి వున్న రైతులకు 3 బ్యాగులు గరిష్టంగా పంపిణీ చేస్తున్నట్టు వెల్లడించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు...



## వికలాంగులకు,65సంవత్సరాలు నిండిన వారికి ఇంటి వద్దకే బియ్యం.




పామిడి **(కదిలించే వార్త) జున్ 03:** కదిలించే వార్త జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఆదేశాల మేరకు నేటి నుంచి 65 సంవత్సరాలు నిండిన వృద్ధులు వికలాంగులు మంచానికి పరిమితమైన వారు ప్రభుత్వ చౌక ధాన్యపు బియ్యం కోసం లబ్ధిదారులు దుకాణాలకు వెళ్లవలసిన పనిలేదని,మండలం తహసిల్దార్ శ్రీధర్ మూర్తి మంగళవారం ప్రత్యేక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రతి నెల 1వ,తేదీ నుంచి 5వ తేదీ లోపల 65 సంవత్సరాల పైబడిన బియ్యం కార్డు లబ్ధిదారులకు వారి ఇంటి దగ్గరకే వచ్చి సంబంధిత ఎఫ్ పి షాప్ డీలర్లు కేటాయించిన సరుకులను అందజేస్తామన్నారు. ప్రతి ఎఫ్. పి, డీలర్ల వద్ద కార్డు లబ్ధిదారుల జాబితా ఉందని, వారు వారు ఇంటి వద్దకు వచ్చి మిమ్మల్ని సంప్రదించి మీ ఇంటి వద్దకే సరుకులలో అందజేస్తారని ఆయనకు తెలియజేశారు. రేషన్ సదువుల విషయంలో ఎలాంటి సమస్యలు ఉన్న కమాండ్ కంట్రోల్ కేంద్రానికి ఫోన్ చేయవచ్చున్నారు. ఫోన్ నెంబర్ 8500292992 కు కాల్ చేయాలని సూచించారు. అలాగే మీ సెల్ కు ఎస్ ఎం ఎస్ ద్వారా కూడా కార్డుదారులకు జిల్లా యంత్రాంగం నుంచి మెసేజ్ పంపించడం జరుగుతుందన్నారు. ఇకమీదట నుంచి 65 సంవత్సరాలు నిండిన వృద్ధులు వికలాంగులు స్టోర్ బియ్యం కోసం దిగులు భయం చెందాల్సిన అవసరం లేదన్నారు

## జర్నలిస్టుల పిల్లలకు ఉచితంగా విద్యను అందించాలి.

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నాయకులు డిమాండ్

కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన పత్రిక మీడియా ప్రతినిధులు



అనంతపురం, **(కదిలించే వార్త) జున్ 03:** వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఉచితంగా అందించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పిస్తున్న ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు రేపటి రామాంజనేయులు, , నగేష్ ఈనాడు, వేణుగోపాల్ ఇండియన్ ఎక్స్ ప్రెస్ , జయప్రకాష్ .సూర్య స్వాతంత్ర న్యూస్ ఛానల్, సుధాకర్, ప్రజాశక్తి,

# భారీ వర్షాలను ఎదుర్కోడానికి సన్నద్ధంగా ఉండాలి

ప్రాణ, ఆస్తి నష్టాలు సంభవించకూడదు

మూడు రోజుల్లో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చెయ్యాలి

జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



పుట్టపర్తి, **(కదిలించే వార్త) జున్ 03:** ప్రస్తుత వర్షాకాలంలో వచ్చే మూడు నెలలపాటు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, దీనిని ఎదుర్కొనడానికి యంత్రాంగం సర్వసన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు రాబోయే మూడు నెలల కాలంలో జిల్లాలో భారీగా వర్షాలు కురుస్తాయని ముందిస్తూ ఏర్పాట్లు భాగంగా సంబంధిత శాఖాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎస్పీ వీ రత్న జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోవు మూడు నెలల కాలంలో వర్షాల కారణంగా ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకూడదని స్పష్టం చేశారు. అన్ని రకాల ముంద జాగ్రత్త చర్యలే కాకుండా, ఒకవేళ ఏదైనా అనుకోని ప్రమాదం సంభవిస్తే, ఆ తరువాత చేపట్టాల్సిన చర్యలపై కూడా సన్నద్ధంగా ఉండాలని సూచించారు. దీనికోసం అన్ని శాఖలు క్షేత్రస్థాయిలో పర్యటించి, మూడు రోజుల్లోగా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ఆదేశించారు. సన్నద్ధతపై ఆర్డిఓలు వారానికిసారి తమ డివిజన్లో సమీక్ష నిర్వహించి నివేదికను అందించాలని సూచించారు. నీటి పారుదల శాఖ జిల్లాలో వర్షాల కారణంగా చెరువులకు, కాలువలకు ఎక్కడా గండి పడకుండా చూడాలని, దీనికోసం ముందుగానే వాటిని పరిశీలించి నివేదిక తయారు చేయాలని కలెక్టర్ చెప్పారు.నీటిపారుదల శాఖ ట్యాంకుల నీటి మట్టాల నివేదికలను ప్రతి 3 రోజులకు ఒకసారి నివేదికలు నాకు సమర్పించాలి. మండల స్థాయిలో ఎంపిడిఓ, తాహసీల్దార్, నీటిపారుదలశాఖ ఏఈలు కమిటీగా ఏర్పాటై, క్షేత్రస్థాయి పరిస్థితులను స్వయంగా పరిశీలించి నివేదిక ఇవ్వాలని సూచించారు. గండి పడే అవకాశం ఉన్నచోట తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మున్సిపాలిటీలుజి మున్సిపల్ ప్రాంతాల్లోని అన్ని రోడ్లు, డ్రైన్లను పరిశీలించాలని, లోతట్టు ప్రాంతాలు మునిగిపోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే రోడ్లు కొట్టుకుపోయి ప్రజలు ఇబ్బంది పడకుండా, ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా చూడాలని అన్నారు. వర్షపు నీరు ఎక్కడా నిల్వ ఉండకుండా చూడాలన్నారు. త్రాగునీరు, పారిశుధ్యంపై దృష్టి పెట్టాలన్నారు.

### పంచాయితీ శాఖ

గ్రామాల్లో ప్రతిరోజూ పారిశుధ్య పనులను నిర్వహించాలని, దోమలు విజృంభించకుండా చూడాలని ఆదేశించారు. ముఖ్యంగా ఈ సీజన్లో మలేరియా, డెంగీ, విష జ్వరాలు విజృంభించే అవకాశం ఉందని, దానిపై దృష్టి పెట్టాలని సూచించారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై పంచాయితీ కారర్యదర్శులు, ఈఓపిఆర్డిలు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

### వైద్యారోగ్యశాఖ

వ్యాధులు విజృంభించకుండా తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. అన్ని రకాల మందులను ముందుగానే సిద్ధంగా ఉంచాలన్నారు. అవసరమైతే వైద్య శిబిరాలను నిర్వహించేందుకు సైతం సిద్ధం కావాలన్నారు. నిరంతరం వైద్య పరీక్షలను నిర్వహించాలని, ఆశా, ఏఎన్ఎంలు ప్రతిరోజూ గ్రామాల్లోకి వెళ్లి ప్రజల ఆరోగ్యపరిస్థితిపై వాకబు చేయాలని ఆదేశించారు.

### గ్రామీణ నీటి సరఫరా

వర్షాకాలంలో త్రాగునీరు కలుషితం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని, ఎక్కడా నీటి కొరత తలెత్తకూడదని స్పష్టం చేశారు. ప్రతిరోజూ క్లోరినేషన్ చేయాలని, ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభం చేయాలని సూచించారు. చేతి బావులవద్ద పరిసరాలు పరిశుభ్రంగా ఉండేటట్టు చూడాలన్నారు. త్రాగునీటి పథకాల దగ్గర నీరు కలుషితం కాకుండా చూడాలన్నారు.

### విద్యుత్ శాఖ

వర్షాలు, ఈదురు గాలుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిచిపోవడం, స్థంబాలు నేలకొరగడం, వైర్లు తెగిపోవడం, ట్రాన్స్ఫార్మర్లు కాలిపోవడం తదితర ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. వీటిని వీలైనంతవరకు నివారించేందుకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన సామగ్రిని సిద్ధంగా ఉంచాలని చెప్పారు. దీనికోసం ముందుగానే గ్రామాల్లో పర్యటించి పాడైన విద్యుత్ స్తంభాలను, వేలాడే వైర్లను గుర్తించాలని సూచించారు.

### రెవెన్యూ శాఖ

వర్షాలవల్ల ప్రమాదాలు జరగకుండా సిద్ధంగా ఉండటంలో రెవెన్యూ శాఖది కీలక పాత్ర అని అన్నారు. పిడుగుల బారిన పడకుండా ప్రజలను చైతన్యవంతులను చేయాలని చెప్పారు. దీనికోసం విస్తృత ప్రచారం చేయాలన్నారు. కల్వర్టులు, వంతెలన వద్ద నీటి ప్రవాహం వల్ల ప్రమాదాలు జరగకుండా ముందుజాగ్రత్త చర్యలు, హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని, తాళ్లతో బారికేడ్లు కట్టి ప్రజలను హెచ్చరించాలని చెప్పారు. పాఠశాల భవనాల దుర్బల నిర్మాణాలను గుర్తించి, ఆ వివరాల నివేదికను సమర్పించాలి. సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ సూర్య నారాయణ రెడ్డి, %ఐవీఎూ% ఫిరోజ్ బేగం, డిపిఓ సమత, డిఆర్డిఏ పిడి నరసయ్య, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు సుబ్బారావు, చంద్రశేఖర్, పద్మావతి, సుభదాస్, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

దేవాదాయశాఖ భూముల పరిరక్షణ పై జిల్లా స్థాయి అధికారులు సమీక్షా

దేవాలయ భూములను అన్యాకృతం కాకుండా కాపాడాలి

జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

పుట్టపర్తి, జూన్,3:దేవాలయ భూములను అన్యాకృతం కాకుండా కాపాడాలి

జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కన్ఫరెన్స్ హాల్ నందు దేవాలయ భూములను పరిరక్షణపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వి రత్న, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడెక్కడ దేవాలయ భూములు ఉన్నాయో సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు, ధర్మవరం డివిజన్ నందు దేవాలయ భూములను దురాక్రమనకు గురికాకుండా కాపాడాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ అధికారి నరసింహ రాజు, సర్వే ల్యాండ్ అండ్ రికార్డ్ అధికారి విజయశాంతి భాయ్, డిపిఓ సమత, జిల్లా రిజిస్టర్, ఆర్ అండ్ బి ఇంజనీర్ పాల్గొన్నారు.

# జగన్ రెడ్డీ... ఖబడ్దార్?

మంత్రి సవిత హెచ్చరిక

సీఎం చంద్రబాబుపై నోరుజారితే తగిన

గుణ పాఠం చెబుతామని హెచ్చరిక

నైతికంగా పతనమైన నాయకుడు జగన్...

రౌటీ షీటర్లకు పరామర్శతో అరాచకాలకు ప్రోత్సాహమిచ్చినట్లే...

5 ఏళ్ల అసమర్థ పాలనలో అన్ని వర్గాలకు అన్యాయం

దళితులను ఏనాడూ పట్టించుకోలేదు...

ఉనికి కోసమే కుల, శవ రాజకీయాలు

జగన్ పై మంత్రి సవిత విసుర్లు...

కూటమి ప్రభుత్వం అన్ని హామీలూ నెరవేస్తోంది...

పథకాల అమలుపై చర్చకు సిద్ధమా : మంత్రి సవిత సవాల్



అమరావతి, **(కదిలించే వార్త) జున్ 03:** అమరావతి : నీతి, నిజాయితీకి నిలువెత్తురూపమైన సీఎం చంద్రబాబునాయుడు గురించి నోటికొచ్చిన మాట్లాడితే తగిన గుణపాఠం చెబుతాం... ఖబడ్దార్ జగర్ రెడ్డి అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యుఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి సవిత హెచ్చరించారు. రౌడీ షీటర్లకు, గంజాయి గ్యాంగ్ కు పరామర్శ చేసి నైతికంగా పతనమైన రాజకీయ నాయకుడివని మండిపడ్డారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లు జగన్ రెడ్డి రాజ్యాంగం, చట్టం గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలు సైతం జగన్ రెడ్డి మాటలను విని నవ్వుకుంటున్నారన్నారు. అయిదేళ్ల పాలనలో నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు, నా మైనార్టీలంటూ అన్ని వర్గాలనూ జగన్ మోసం చేశారన్నారు. దళితులను అన్ని విధాలా అన్యాయం చేశారన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించారన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేశారన్నారు. 2014-19లో అమలు చేసిన 27 పథకాలను, దళిత యువతకు స్వయం ఉపాధి పథకాలను నిలిపేశారని మండిపడ్డారు. జగన్ పాలనలో గతంలో ఎన్నడూ లేనంతగా దళితులపై దాడులు జరిగాయన్నారు. దళిత మహిళలపై అఘాయిత్యాలు సైతం చోటుచేసుకున్నాయన్నారు. ఇన్ని జరిగినా ఏనాడూ దళితులను పరామర్శించిన పాపాన జగన్ పోలేదన్నారు. మాస్క్ అడిగిన పాపానికి దళిత వైద్యుడు డాక్టర్ సుధాకర్ ను మానసికంగా హింసించి చంపారన్నారు. దళిత డ్రైవర్ ను డోర్ డెలవరీ చేసిన ఘనత కూడా వైసీపీ నాయకుడిదేనన్నారు. జగన్ కు కుల, శవ రాజకీయాలు చేయడం అలవాటైపోయిందని, అందుకే ఆయనను ప్రజలు పక్కనబెట్టారని అన్నారు. దిగజారుడు రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. జగన్ పరామర్శించిన వారి దాడిలో గాయపడిన కానిస్టేబుల్ కూడా దళితుడేనన్నారు. ఆయననెందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు. అయిదేళ్లలో ఎంతమంది దళితులను జగన్ రెడ్డి పరామర్శించాడో చర్చించడానికి సిద్ధమా..? అని మంత్రి సవిత సవాల్ విసిరారు.

### అరాచకాలకు జగన్ ప్రోత్సాహం

జగన్ రౌడీ షీటర్లను పరామర్శించడం అంటే అరాచకాలను ప్రోత్సహించడమే అని మంత్రి సవిత తెలిపారు. జగన్ పరామర్శించిన చేబ్రోలు జాన్ విక్టర్పై 9, నవీన్ అలియాస్ కిల్లర్పై 11, దోమ రాకేష్పై 8 కేసులు ఉన్నాయన్నారు. అటువంటి క్రిమినల్స్ ను పరామర్శించడం జగన్ కే చెల్లిందన్నారు. తండ్రి శవాన్ని పక్కనబెట్టుకుని, కుర్చీ కోసం పాకులాడరన్నారు. బాబాయిపై గొడ్డలిపోటు వేసి, నారా వారి రక్త చరిత్ర అంటూ తప్పుడు కథనాన్ని ప్రచురించి, సానుభూతి రాజకీయాలు చేశాడన్నారు. అన్నమయ్య జిల్లాలో డ్యాం కొట్టుకుపోయి 42 మంది చనిపోతే ఎందుకు పరామర్శించ లేదని ప్రశ్నించారు. తల్లికి, చెల్లికి వెన్నుపోటు పొడిచింది జగన్ కాదా..? అని ప్రశ్నించారు. ప్రజలు ఎందుకు బుద్ధి చెప్పారో జగన్ ఇప్పటికైనా తెలుసుకోవాలని హితవు పలికారు. వైఎస్ వివేకా హత్య కేసులో ఎందుకు న్యాయం చేయలేదని నిలదీశారు.

### ఖబడ్దార్ జగన్...

నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం సీఎం చంద్రబాబు అని, ఆయన ఇష్టారాజ్యంగా నోరుజారి మాట్లాడితే సరైన గుణపాఠం చెబుతామని...ఖబడ్దార్ జగన్ అని మంత్రి సవిత హెచ్చిరించారు. సీఎం చంద్రబాబును అక్రమ కేసులతో అరెస్టు చేసినప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ఎటువంటి వచ్చిన స్పందన వచ్చిందో తెలియదా..? జగన్ అని ప్రశ్నించారు. సీఎం చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత జగన్ రెడ్డికి లేదన్నారు. రౌడీ షీటర్లను పరామర్శిస్తూ... కుల రాజకీయాలకు తెరతీయడం సరికాదన్నారు. జగన్ ఒక రంగుల రెడ్డి అని.. ఆయనవి చీప్ పాలిటిక్స్ అంటూ విరుచుకుపడ్డారు. రాష్ట్రాభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ రేయింబవళ్లు శ్రమిస్తున్నారన్నారు. జగన్ హయాంలో జే ట్యాక్స్ చెల్లించలేక కొత్త పరిశ్రమలు రాకపోగా, ఉన్న పరిశ్రమలు రాష్ట్రం నుంచి వెళ్లిపోయాయన్నారు.

### నువ్వే వెన్నుపోటుదారుడివి...

ప్రజలను, తల్లిని, చెల్లిని వెన్నుపోటు పొడిచిందని జగనేనని మంత్రి సవిత మండిపడ్డారు. ఆయనో వెన్నుపోటుదారుడని అన్నారు. జగన్ అసమర్థ పాలన కారణంగానే వైసీపీకి ప్రజలను 11 సీట్లు పరిమితం చేశారన్నారు. సీఎం చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమవుతుందని, కూటమి ప్రభుత్వానికి సంపూర్ణ మెజార్టీ ఇచ్చారని మంత్రి సవిత తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యం పాలన సాగుతోందని, చట్టం తనపని తాను చేసుకుంటోందని తెలిపారు. తమ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు చేపట్టంలేదని, అదే సమయంలో తప్పు చేస్తే శిక్షించకూడదా..? అని ప్రశ్నించారు. వైసీపీ అయిదేళ్ల పాలనలో రైతుల సాగు చేసే పంటల కంటే, గంజాయి పంటే ఎక్కువ సాగైందన్నారు. బాబాయ్ కుటుంబాన్ని, అయిదేళ్ల అసమర్థ పాలనలో నష్టపోయిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కుటుంబాలను పరామర్శించాలని మంత్రి సవిత హితవు పలికారు.

### హామీల అమలుపై చర్చకు సిద్ధమా..?

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 12 నెలల కాలంలోనే ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా నెరవేర్చుతోంని మంత్రి సవిత తెలిపారు. అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామన్నారు. ఉచిత ఇసుక అందజేస్తున్నామన్నారు. మెగా డీఎస్సీ నిర్వహిస్తున్నామని, జగన్ చీకటి చట్టం ల్యాండ్ టైటిల్ యాక్టు రద్దు చేశామని తెలిపారు. రాష్ట్రంలో రహదారులు నిర్మిస్తున్నామన్నారు. ఇచ్చిన హామీకి కట్టుబడుతూ, పెన్షన్లను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు, దివ్యాంగులకు రూ.3 వేల నుంచి రూ.6 వేల పెన్షన్లు పెంచామన్నారు. దేశంలో ఆంధ్రప్రదేశ్ లో మినహా మరే రాష్ట్రంలోనూ రూ.4 వేల పెన్షన్ ఇవ్వడంలేదన్నారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం అమలు చేస్తున్నామన్నారు. లక్ష మంది మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ అందజేసి, కుట్టుమిషన్లు అందజేస్తున్నామన్నారు. యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా లక్షల కోట్ల విలువైన పరిశ్రమలను సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి లోకేశ్ తీసుకొస్తున్నారన్నారు. మరో 10 రోజుల్లో కడపలో స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభించనున్నామన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామని, కొద్ది రోజుల్లో అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలు ప్రారంభించబోతున్నామని వెల్లడించారు. ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం పథకం వర్తింపజేస్తామన్నారు. వచ్చే ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కూడా కల్పించనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. ఎన్నికల హామీల అమలుపై సిద్ధమా..? అని జగన్ ను మంత్రి సవిత సవాల్ విసిరారు. రైతులను జగన్ ఎలా మోసం చేశారో ప్రజలందరికీ తెలుసన్నారు.

# వెన్నుపోటు అనే పదానికి బ్రాండ్ అంబాసిడర్ జగన్ రెడ్డి నే

బండారు శ్రావణి శ్రీ ఎమ్మెల్యే శింగనమల



శింగనమల నియోజకవర్గం, **(కదిలించే వార్త) జున్ 03:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వెన్నుపోటు అనే పదానికి అసలైన పేటెంట్ జగన్ రెడ్డికి, వైసీపీ పార్టీ నాయకులకు దక్కుతుంది. జగన్ రెడ్డి వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్. రేపు రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ వెన్నుపోటు దినం నిర్వహిస్తుండడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. 2019-24 మధ్యలో జగన్ రెడ్డి చేసిన అర్థక విధ్వంసం గురించి ప్రజలకు తెలియదా? ఇప్పుడు వైసీపీ నాయకులు ఆర్థిక పరిస్తితులపై మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంది. ప్రజలు పార్టీని భూస్థాపితం చేసి 11 సీట్లకు పరిమితం చేసినా వైసీపీ నాయకులకు బుద్ధి రాలేదు. ఆస్తి కోసం తల్లిని, చెల్లిని జగన్ ఇంట్లో నుంచి బయటకు నెట్టేసిన అసమర్థుడు జగన్ రెడ్డి. ఇంతకంటే పెద్ద వెన్నుపోటు ఏముంటుంది? రాష్ట్రానికి పట్టిన పీడ వదిలిందని ప్రజలు ఏడాదిగా ఆనందంగా ఉన్నారు, మద్యం, క్వార్జ్, ఖనిజం కేసుల్లో వైసీపీ వారు ఉన్నందున ఆ కేసుల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే వెన్నుపోటు దినం డ్రామాలు నిర్వహిస్తున్నారు. ఐదేళ్ళ వైసీపీ పాలనలో ఎన్నో అరాచకాలు, ఎన్నో వేధింపులతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. కూటమి అధికారంలోకి వచ్చాక ఏడాదిగా ప్రజలు స్వేచ్ఛగా మాట్లాడుకుంటున్నారు. జగన్ హయాంలో సంక్షేమ పథకాలకు వెన్నుపోటు పొడిచి ఆ నిధులను దారి మళ్లించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రోడ్లు, మౌలిక సదుపాయాలు కల్పిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నాము. సీఎం చంద్రబాబు , డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతుంటే ప్రజలు ఆశీర్వదిస్తున్నారు. చిత్తుగా ఓడినా వైసీపీ ఈ ఏడాదిలో బాధ్యతగా వ్యవహరించి ప్రజల పక్షాన పోరాడిన దాఖలాలు లేవు, ఆ పార్టీకి కూటమి ప్రభుత్వం ఆ అవకాశం కూడా ఇవ్వలేదు. ప్రతి నెలా 1 నుంచి 15 వ తేదీ వరకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సాయంత్రం 4 నుంచి రాత్రి 8 గంటల వరకు రేషన్ తీసుకునే అవకాశం కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే. వికలాంగులకు,65 ఏళ్ళు దాటిన వృద్ధులకు ఇంటికి వెళ్ళి రేషన్ ఇస్తున్నాము. ఇచ్చిన మాట ప్రకారం 3 వేల పెన్షన్ని ఒకేసారి 4వేలు చేసి ప్రతి నెల ఉదయం 8 గంటలకల్లా ఇంటి వద్దనే అందిస్తున్నాము. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి సహకారం తో అభివృద్ధి వైపు పరుగులు తీస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే వెంటనే మెగా డీఎస్సీ, అన్న క్యాంటీన్లు, పించన్ల పెంపు, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, గుంతల రోడ్లు పూడ్చివేత ఇలా చెబుతూ పోతే 70శాతం హామీల్ని నెరవేర్చాము. కానీ అసలు హామీలేవి నెరవేర్చలేదంటూ ప్రజల మనసులో అబద్ధాన్ని నాటే ప్రయత్నం చేస్తున్నారు. వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లలో ప్రజలకిచ్చిన ఎన్నో హామీలను తుంగలోకి తొక్కారు. వాస్తవంగా జగన్ రెడ్డి రక్తంలోనే వెన్నుపోటు ఉంది. బాబాయ్ కి గొడ్డలిపోటు, ఆస్తి కోసం తల్లి, చెల్లిని ఇంటి నుంచి గెంటేసి ఇలా కుటుంబానికే వెన్నుపోట్లు పొడిచారు. మద్యపాన నిషేధం, మెగా డీఎస్సీ, అన్నక్యాంటీన్లు, బీసీ, ఎస్సీ,ఎస్టీ మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు, అమరావతి విషయంలో ఇలా అన్నింటా వెన్నుపోట్లు పొడిచింది వైసీపీనేని ప్రజలందరికీ తెలుసు అన్నారు.



# చరిత్ర సృష్టించిన సూర్యకుమార్ యాదవ్



ఐపీఎల్ 2025లో ముంబై ఇండియన్స్ స్టార్ ఆటగాడు సూర్యకుమార్ యాదవ్ సరికొత్త చరిత్ర సృష్టించాడు. క్యాష్ రిచ్ లీగ్‌లో ఓ సింగిల్ సీజన్‌లో 700 అంతకంటే ఎక్కువ పరుగులు సాధించిన తొలి ముంబై ఇండియన్స్ బ్యాటర్‌గా, ఐపీఎల్‌లో ఈ ఘనత సాధించిన తొలి నాన్ ఓపెనర్‌గా రికార్డు నెలకొల్పాడు. నిన్న (జూన్ 1) పంజాబ్ కింగ్స్‌తో జరిగిన క్వాలిఫయర్-2 మ్యాచ్‌తో కలుపుకొని స్కై ఈ సీజన్‌లో 16 మ్యాచ్‌లు ఆడాడు. ఇందులో 167.92 స్ట్రయిక్‌రేట్‌తో 65.18 సగటున, 5 హాఫ్ సెంచరీల సాయంతో 717 పరుగులు చేశాడు. స్కై ఈ సీజన్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో రెండో స్థానంలో ఉన్నాడు. సూర్యకుమార్ తర్వాత ఓ ఐపీఎల్ సీజన్‌లో అత్యధిక పరుగులు చేసిన ముంబై ఇండియన్స్ ఆటగాడిగా సచిన్ టెండూల్కర్ ఉన్నాడు. సచిన్ 2010 సీజన్‌లో 618 పరుగులు చేశాడు. ఈ సీజన్‌లో స్కై సచిన్ రికార్డును అధిగమించాడు. ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో అత్యధిక పరుగులు చేసిన టాప్-6 ఆటగాళ్లు.. సాయి సుదర్శన్- 5 మ్యాచ్‌ల్లో 759 పరుగులు సూర్యకుమార్ యాదవ్- 16 మ్యాచ్‌ల్లో 717 పరుగులు శుభ్‌మన్ గిల్-15 మ్యాచ్‌ల్లో 650 పరుగులు మిచెల్ మార్ష్- 13 మ్యాచ్‌ల్లో 627 పరుగులు విరాట్ కోహ్లి-14 మ్యాచ్‌ల్లో 614 పరుగులు శ్రేయస్ అయ్యర్-16 మ్యాచ్‌ల్లో 603 పరుగులు ఈ సీజన్‌లో స్కై మరో ఘనత కూడా సొంతం చేసుకున్నాడు. వరుసగా 16 ఇన్నింగ్స్‌ల్లో 25 ప్లస్ స్కోర్లు చేశాడు. క్యాష్ రిచ్ లీగ్ చరిత్రలో ఎవరూ వరుసగా ఇన్ని ఇన్నింగ్స్‌ల్లో 25 ప్లస్ స్కోర్లు చేయలేదు. స్కై తర్వాత అత్యధికంగా రాబిన్ ఉతప్ప వరుసగా 10 ఇన్నింగ్స్‌ల్లో 25 ప్లస్ స్కోర్లు చేశాడు (2014లో కేకేఆర్ తరఫున). స్కై, ఉతప్ప తర్వాత సాయి సుదర్శన్ (9, 2023-24, గుజరాత్), విరాట్ కోహ్లి (9, 2024-25, ఆర్సీబీ) అత్యధిక ఇన్నింగ్స్‌ల్లో (వరుసగా) ఈ ఘనత సాధించారు. ఈ సీజన్‌లో స్కై చేసిన పరుగులు (తాజా ఇన్నింగ్స్‌తో మొదలు).. 44 (26), 33 (20), 57 (39), 73 నాటౌట్ (43), 24 (35), 48 నాటౌట్ (23), 54 (28), 40 నాటౌట్ (19), 68 నాటౌట్ (30), 26 (15), 40 (28), 28 (26), 67 (43), 27 నాటౌట్ (9), 48 (28), 29 (26) ఐపీఎల్‌లో ఓ సీజన్‌లో 700 ప్లస్ పరుగులు చేసిన ఆటగాళ్లు.. విరాట్ కోహ్లి-973 (2016) శుభ్‌మన్ గిల్-890 (2023) జోస్ బట్లర్-863 (2022) డేవిడ్ వార్నర్-848 (2016) సాయి సుదర్శన్-759 (2025) విరాట్ కోహ్లి-741 (2024) కేన్ విలియమ్సన్-735 (2018) క్రిస్ గేల్-733 (2012) మైక్ హస్సీ-733 (2013) డుప్లెసిస్-730 (2023) సూర్యకుమార్ యాదవ్-717 (2025) క్రిస్ గేల్-708 (2013) ఇదిలా ఉంటే, ఈ సీజన్‌లో సూర్యకుమార్ చెలరేగినా ముంబై ఇండియన్స్ ప్రయాణం క్వాలిఫయర్-2లోనే ముగిసింది. నిన్న (జూన్ 1) పంజాబ్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబై 5 వికెట్ల తేడాతో పరాజయంపాలై లీగ్ నుంచి నిష్క్రమించింది. ఈ మ్యాచ్‌లో స్కై విలువైన ఇన్నింగ్స్ (26 బంతుల్లో 44బీ 4 ఫోర్లు, 3 సిక్సర్లు) ఆడాడు. బ్యాటింగ్‌లో సత్తా చాటినా ముంబై బౌలర్లు 203 పరుగుల స్కోర్‌ను డిఫెండ్ చేసుకోలేకపోయారు. శ్రేయస్ అయ్యర్ (87 నాటౌట్) పంజాబ్‌ను విజయతీరాలకు చేర్చాడు. ఈ గెలుపుతో పంజాబ్ ఫైనల్‌కు చేరింది. ఫైనల్లో ఆర్సీబీతో అమీతుమీ తేల్చుకుంటుంది.

# అతడొక అత్యద్భుతం.. మేము అనుకున్నది జరగలేదు: హార్దిక్



ఐపీఎల్-2025 సీజన్‌లో ముంబై ఇండియన్స్ పోరాటం ముగిసింది. ఆదివారం పంజాబ్ కింగ్స్‌తో జరిగిన క్వాలిఫయర్-2లో 5 వికెట్ల తేడాతో ఓటమిపాలైన ముంబై ఇండియన్స్.. ఈ టోర్నీ నుంచి ఇంటిముఖం పట్టింది. తొలుత బ్యాటింగ్‌లో అదరగొట్టిన ముంబై, బౌలింగ్‌లో మాత్రం చేతులెత్తేసింది. ఆఖరికి ఆ జట్టు ప్రధాన బౌలర్ బుమ్రా సైతం తేలిపోయాడు. 204 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి పంజాబ్ కింగ్స్ 5 వికెట్లు కోల్పోయి 19 ఓవర్లలో చేధించింది. పంజాబ్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. అయ్యర్ 41 బంతుల్లో 5 ఫోర్లు, 8 సిక్స్‌లతో 87 పరుగులు చేసి తన జట్టును ఫైనల్‌కు చేర్చాడు. అతడితో పాటు జోష్ ఇంగ్లిష్(38), వధేరా(48) కీలక ఇన్నింగ్స్‌లు ఆడారు. ముంబై బౌలర్లలో అశ్వినీ కుమార్ రెండు, బౌల్ట్, హార్దిక్ పాండ్యా తలా వికెట్ సాధించారు. బుమ్రా తన నాలుగు ఓవర్ల కోటాలో వికెట్ ఏమీ తీయకుండా ఏకంగా 40 పరుగులు సమర్పించుకున్నాడు. ఇక ఈ ఓటమిపై మ్యాచ్ అనంతరం ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా స్పందించాడు. బ్యాటింగ్‌లో రాణించినా, బౌలింగ్‌లో విఫలమయ్యామని హార్దిక్ అన్నాడు. "శ్రేయస్ అయ్యర్ అసాధరణ ప్రదర్శన కనబరిచాడు. అతడు ఆడిన షాట్లు అత్యద్భుతం. అయ్యర్‌తో పాటు మిగిలిన బ్యాటర్లు కూడా చాలా బాగా బ్యాటింగ్ చేశారు. మా ఇన్నింగ్స్ తర్వాత ఈ టార్గెట్‌ను డిఫెండ్ చేసుకోవచ్చు అని భావించామ. కానీ ఇటువంటి కీలక మ్యాచ్‌లలో బౌలింగ్ యూనిట్ కూడా సమిష్టిగా రాణించడం చాలా ముఖ్యం. ఈ మ్యాచ్‌లో మా బౌలర్లు తమ ప్రణాళికలను సరిగ్గా అమలు చేయలేకపోయారు. పంజాబ్ బ్యాటర్లు చాలా ప్రశాంతంగా కన్పించారు. వారు తమ అద్బుత బ్యాటింగ్‌తో మమ్మల్ని ఒత్తిడిలోకి నెట్టారు. ఫస్ట్ ఇన్నింగ్స్‌కు సెకెండ్ ఇన్నింగ్స్‌కు పిచ్‌లో పెద్దగా మార్పులేదు. కొంచెం మంచు ప్రభావం ఉన్నప్పటకి దానిని మా ఓటమికి సాకుగా చెప్పాలనుకోవడం లేదు. కెప్టెన్‌గా నేను కూడా అంత వ్యూహాత్మకంగా వ్యవహరించలేకపోయాను. సరైన లెంగ్త్‌లో బౌలింగ్ చేయడం, సరైన సమయంలో సరైన బౌలర్‌ను ఉపయోగించడం వంటివి చేసుంటే ఫలితం భిన్నంగా ఉండేది. బుమ్రాను సరైన సమయంలో బౌలింగ్ చేయించాని నేను అనుకుంటున్నాను. ఎందుకంటే 17వ ఓవర్ వేయించి ఉంటే మరి తొందరయ్యేది. ఆ సమయంలో 4 ఓవర్లలో పంజాబ్ విజయానికి 41 పరుగులు అవసరమయ్యాయి. ఆఖరి మూడు ఓవర్లలో బుమ్రాతో ఓవర్ వేయించాలని మేము ప్లాన్ చేశాము. 18 బంతులు మిగిలిఉన్నప్పటికి బుమ్రా తన అనుభవంతో ప్రత్యేకంగా ఏదైనా చేయగలడు అని భావించాము. కానీ దురదృష్టవశాత్తు మేము అనుకున్నది ఈ రోజు జరగలేదు" అని పోస్ట్ మ్యాచ్ ప్రెజెంటేషన్‌లో

## చికెన్‌గున్యా ఎఫెక్ట్.. ఎమర్జింగ్ ఆసియా కప్ వాయిదా..!




2025 : మరో నాలుగు రోజుల్లో ప్రారంభం కావాల్సిన మహిళల ఎమర్జింగ్ ఆసియా కప్ వాయిదా పడింది. షెడ్యూల్ ప్రకారం శ్రీలంక వేదికగా జూన్ 6 నుంచి టోర్నీ మొదలవ్వాల్సింది. కానీ, హఠాత్తుగా టోర్నీని నిలిపివేస్తున్నట్టు ఆసియా క్రికెట్ కౌన్సిల్ సోమవారం వెల్లడించింది. అసలు కారణం ఏంటంటే..? శ్రీలంకలో వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేవు. ఈ విషయాన్ని ఆ దేశ క్రికెట్ అధ్యక్షుడు షమ్మీ సిల్వా ఏసీసీ దృష్టి కి తీసుకువచ్చాడు. దాంతో, క్రికెటర్ల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని టోర్నీని వాయిదా వేయాలని ఏసీసీని ఆయన అభ్యర్తించారు. సో.. కొన్ని రోజులు నిర్ణయం తీసుకుంది. అయితే.. కొత్త షెడ్యూల్‌ను ఎప్పుడు ప్రకటిస్తారు? అనేది మాత్రం తెలియడం లేదు. 'మా దేశంలో ప్రస్తుతం వాతావరణం అనుకూలంగా లేదు. పైగా చికెన్‌గున్యా కేసులు పెరుగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో మహిళల ఎమర్జింగ్ టీమ్స్ ఆసియా కప్ నిర్వహణ సవాల్‌గా మారనుంది. అందుకే.. కొన్ని రోజులు టోర్నీని వాయిదా వేయాలని ఏసీసీకి విజ్ఞప్తి చేస్తూ లేఖ రాశాను' అని శ్రీలంక క్రికెట్ అధ్యక్షుడు షమ్మీ సిల్వా వెల్లడించాడు. ఆయన లేఖ అందిన తర్వాత క్రికెటర్ల ఆరోగ్యమే తమ తొలి ప్రాధాన్యమంటూ టోర్నీని నిలిపి వేస్తున్నట్టు తెలిపింది. 'యువ మహిళా క్రికెటర్లు తమ నైపుణ్యాలను మెరుగు పరచుకునేందుకు ఏసీసీ అవకాశాలు కల్పిస్తుంది. ఆసియాలో మహిళా క్రికెట్ గతిని మార్చడంలో ఎమర్జింగ్ టీమ్స్ ఆసియా కప్ ఎంతో ఉపకరిస్తుంది. అయితే.. శ్రీలంకలో పరిస్థితుల గురించి తెలిశాక టోర్నీని వాయిదా వేయడమే సరైన నిర్ణయమని భావించాం. వీలైనంత త్వరగా కొత్త షెడ్యూల్‌ను విడుదల చేస్తాం 'అని ఏసీసీ చీఫ్ మొహ్సిన్ నఖ్వీ తెలిపాడు.

### భారత్ తొలి ఛాంపియన్




మహిళల ఎమర్జింగ్ టీమ్స్ ఆసియా కప్‌ను 2023లో తొలిసారి నిర్వహించారు. ఆ టోర్నీలో ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టిన భారత ఏ జట్టు జయకేతనం ఎగురవేసింది. ఉత్కంఠ రేపిన ఫైనల్లో

# వెన్నుపోటు వైసీపీకి, జగన్ రెడ్డికి మాత్రమే పేటెంట్

## రాష్ట్రంలో జగన్ రెడ్డి.. రాప్తాడులో ప్రకాష్ రెడ్డికి మించిన వెన్నుపోటుదారులు లేరు

## ఓట్లు వేసిన పాపానికి ఐదేళ్లు నరకం చూపారు

## ఇప్పుడు ప్రజలిచ్చిన తీర్పును అపహాస్యం చేస్తున్నారు

## రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ధ్వజం

## మీ చిల్లర రాజకీయలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్న సునీత



రాప్తాడు నియోజకవర్గం,(**కదిలించే వార్త**) **జున్ 03:**రాష్ట్రంలో వెన్నుపోటు అనే పదానికి అసలైన పేటెంట్ జగన్ రెడ్డి, వైసీపీ పార్టీ మాత్రమేనని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రేపటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ వెన్నుపోటు దినం నిర్వహిస్తుండటంపై ఆమె తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే 70శాతం హామీలు నెరవేర్చిందన్నారు. కానీ అసలు హామీలేవి నెరవేర్చలేదంటూ ప్రజల మనసులో అబద్ధాన్ని నాటే ప్రయత్నం చేస్తున్నారన్నారు. వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లలో ప్రజలకిచ్చిన ఎన్నో హామీలను తుంగలోకి తొక్కారన్నారు. వాస్తవంగా జగన్ రెడ్డి రక్తంలోనే వెన్నుపోటు ఉందని.. ఆయన తాత కాలం నుంచే ఇలాంటివి ఆకుటుంబానికి అలవాటన్నారు. కాంగ్రెస్ ని అడ్డంపెట్టుకొని రూ.లక్షల కోట్లు దోచుకొని, అదే పార్టీకి వెన్నుపోటు పొడిచి వైసీపీని స్థాపించాడన్నారు. బాబాయ్ కి గొడ్డలిపోటు, ఆస్తి కోసం తల్లి, చెల్లిని ఇంటి నుంచి గెంటేసి ఇలా కుటుంబానికే వెన్నుపోట్లు పొడిచారన్నారు. మద్యపాన నిషేధం, మెగా డీఎస్సీ, అన్నక్యాంటీన్లు, బీసీ, ఎస్సీ,ఎస్టీ మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు, అమరావతి విషయంలో ఇలా అన్నింటా వెన్నుపోట్లు పొడిచింది మీరు కాదా అంటూ నిలదీశారు. మేము అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ, అన్న క్యాంటీన్లు, పింఛన్ల పెంపు, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, గుంతల రోడ్లు పూడ్చివేత ఇలా చెబుతూ పోతే 70శాతం హామీల్ని నెరవేర్చామన్నారు.

కార్యకర్తలకు, ప్రజలకు వెన్నుపోటుదారుడు ప్రకాష్ రెడ్డే

2019ఎన్నికలకు ముందు ప్రకాష్ రెడ్డి ఏడ్చిన ఏడుపులు చూసి ప్రజలు ఓట్లు వేస్తే.. అటు సొంత పార్టీ కార్యకర్తలు, ఇటు ప్రజలను వెన్నుపోటు పొడిచిన వ్యక్తి ప్రకాష్ రెడ్డేనని ఎమ్మెల్యే సునీత అన్నారు. అధికారంలో ఉండగా.. కార్యకర్తల్ని పట్టించుకోలేదు సరికదా.. వారి భూముల్ని కాజేసిన తోపు ప్రకాష్ రెడ్డి.. ఇప్పుడు ఎక్కడ శవం కనిపించినా.. దానిపై రాజకీయాలు చేస్తున్నారన్నారు. జగన్ రెడ్డిని చంపాలనుకున్నారంటూ నోటికొచ్చింది మాట్లాడుతూ పార్టీలో ఇప్పుడు సానుభూతి పొందాలని చూస్తున్నారన్నారు. ప్రకాష్ రెడ్డి గురించి వాస్తవాలు చెప్పాలంటే.. సొంత పార్టీ కార్యకర్తలను అడిగితే అన్ని వివరాలు చెబుతారన్నారు. గతంలో పేరూరు జలాశయంకు నీరు తెస్తానంటూ ప్రగల్భాలు పలికి.. కనీసం ఒక్క తట్టెడు మట్టి కూడా తీయని వెన్నుపోటు దారుడు ప్రకాష్ రెడ్డి అన్నారు. ఇప్పుడు హంద్రీనీవా కాలువ వెడల్పు చేస్తుంటే.. గ్రామాల్లోకి వెళ్లి రైతుల్ని రెచ్చగొడుతున్నారన్నారు. ఈ ప్రాంతానికి కరవు వస్తుందంటూ పైశాచికంతో మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. రాప్తాడులో ఏర్పాటవుతున్న జాకీ పరిశ్రమను కమీషన్ల కోసం వెల్లగొట్టి.. ఈప్రాంత ప్రజలకు వెన్నుపోటు పొడిచింది కూడా ఆయనేనన్నారు. టీడీపీ హయాంలో రోడ్లు మంజూరైతే.. కమీషన్ల కోసం పనులు చేయకుండా అడ్డుకున్న వెన్నుపోటుదారుడు కూడా ప్రకాష్ రెడ్డేనన్నారు. ఇలాంటి వ్యక్తి నోటి నుంచి వెన్నుపోటు అనే మాట రావడం హాస్యాస్పదం అని ఎమ్మెల్యే సునీత అన్నారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt) APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur. ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710